సమావేశము – II
వాల్యూము – III
నెం. 2

వెల : రూ. 7-00
15 నవంబర్, 2014
శనివారము,
(శక సం. 1936,
కార్తీకం – 24)

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

## అధికార నివేదిక

విషయ సూచిక

| | | | |
|---|---|---|---|
| **1.** | నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు | ... | 01 |
| 2. | సభా కార్యక్రమము<br>వాయిదా తీర్మానాల అనుమతి గురించి | ... | 12 |
| 3. | జీరో అవర్ | ... | 14 |
| 4. | 2014-2015 సంవత్సరానికి వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్లకొరకు అభ్యర్థనలు | ... | 25 |
| **5.** | కోత తీర్మానముల ప్రతిపాదన | ... | 25 |
| 6. | 2014-2015 సంవత్సరానికి వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్లకొరకు అభ్యర్థనలపై చర్చ | ... | 30 |

# తెలంగాణ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ ఎస్. మధుసూధనాచారి |
| ఉప సభాపతి | : | శ్రీమతి పద్మా దేవేందర్ రెడ్డి |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| ఉప కార్యదర్శులు | : | డా.వి. నరసింహాచార్యులు |
| | | శ్రీమతి టి. సుశీల |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.బి. జయచందర్ |
| | | శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్ |
| | | శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి |
| | | శ్రీమతి ఎ. చంద్రభాగ |
| | | శ్రీమతి వి. ఎస్. ప్రసన్న కుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. శ్రీనివాస్ |

# తెలంగాణ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

## (రెండవ సమావేశము - ఎనిమిదవ రోజు)

## శనివారము, నవంబరు 15, 2014

(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

**నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానాలు**

MR. Speaker:- Let us now start with Question Hour. Question No. 61(303)

మోతె రిజర్వాయర్ ప్రాజెక్టు

*61-(303)- శ్రీమతి బోడిగ శోభ (చొప్పదండి):- గౌరవనీయులైన సాగునీటి శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) చొప్పదండి నియోజకవర్గపు రామడుగు, చొప్పదండి మండలాలకు త్రాగునీరు, సాగునీరు అవసరాలకు నీటిని సమకూర్చడానికి ఉద్దేశించిన మోతె రజర్వాయర్ ప్రాజెక్టును చేపట్టడానికి ప్రభుత్వం వద్ద ఏదేని ప్రతిపాదన ఉన్నదా;

(ఆ) అయితే, ఆ వివరాలేమిటి;

(ఇ) సదరు ప్రాజెక్టును ఎప్పటిలోగా ప్రారంభించడమవుతుంది?

సాగునీటి పారుదల శాఖ మంత్రి (శ్రీ టి. హరీష్‌రావు):- (అ) అవునండీ.

(ఆ) మోతేవాగు రిజర్వాయర్ ప్రాజెక్టును 20,000 ఎకరాల విస్తీర్ణానికి సాగునీరు సౌకర్యాన్ని కల్పించడానికి, చొప్పదండి నియోజక వర్గం, రామడుగు మండలంలోని 8 గ్రామాలు, చొప్పదండి మండలంలోని 8 గ్రామాలు, గంగాధర మండలంలోని 4 గ్రామాలు, బోయినపల్లి మండలంలోని 1 గ్రామం త్రాగునీటి అవసరాల కోసం ఎఫ్ ఎఫ్‌సి క్రింద ఆఫ్‌లైన్ రిజర్వాయర్‌గా ప్రతిపాదించడమయింది.

(ఇ) ఐ & సి ఎడి, రెవెన్యూ శాఖలు కోరట్‌పల్లి, రామడుగు గ్రామాలలో అనేక అవగాహన కార్యక్రమాలను నిర్వహించినప్పటికీ, రిజర్వాయర్‌వల్ల పూర్తిగా ముంపుకు గురయ్యే కోరాట్‌పల్లి గ్రామస్థులు ప్రాజెక్టును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. గ్రామస్తులు ముంపుకు అంగీకరించిన వెంటనే పనిని ప్రారంభించి, 2 సంవత్సరాలలో పూర్తి చేయడమవుతుంది.

శ్రీమతి బోడిగ శోభ :- థాంక్యూ అధ్యక్షా, చొప్పదండి నా నియోజకవర్గంలో వుంది . నాలుగు ప్రాజెక్టు వున్నాయి. ఈ బడ్జెట్ సమావేశంలో మాట్లాడే మొట్టమొదటి అవకాశం కల్పించిన రాష్ట్రముఖ్యమంత్రిగారికి అదే విధంగా స్పీకర్‌గారికి, అందరికీకూడా ప్రజల పక్షాన ఉద్యను నమస్కారాలు. మా చొప్పదండి నియోజకవర్గంలో, రామడుగు మండలంలో మోతె ప్రాజెక్టు కింద గ్రామాలు వున్నాయి. గత ప్రభుత్వంలో సరైన విధంగా ప్రజలను ఒప్పించకుండా వారికి కరెక్టుగా నష్టపరిహారం ఎవ్వరూ ఇవ్వకపోవడంవల్ల ఆ ప్రాజెక్టు పెండింగులో వుంది. ఆ ప్రాజెక్టు కింద పోయిన గ్రామాలు కొరటపల్లి గ్రామం మొత్తం పోతుంది. రామడుగు మండలంలో ఎస్‌సి, కాలని 10 శాతం పోతుంది. టోటల్‌గా పోయి, 2700 ఎకరాల భూమి మాత్రం నష్టం అవుతున్నది. కాని, ప్రాజెక్టు కంప్లిట్ అయితే మాత్రం 20 వేల రైతులకు , ల్యాండుకు సాగునీరు, తాగునీరు అందించే అవకాశం వుంటుంది. దయచేసి, తెలంగాణా రాష్ట్రంలో ఈ ప్రాజెక్టు కంప్లిట్ చేసే ఆలోచన చేయాలి. హరీష్ అన్నగారు మా ప్రాజెక్టును దృష్టిలో పెట్టుకోవాలని కోరుచున్నాను. చొప్పదండి నియోజకవర్గంలో కొటారంలో ప్రాజెక్టుకు కూడా నష్టపరిహారం ఆ ప్రభుత్వాలు ఇవ్వలేదు. ఆ ప్రాజెక్టును కంప్లీట్‌చేయడానికి ప్రయత్నం చేయాలి. నారాయణపూర్, చొప్పదండి నియోజకవర్గంలో వుండె, ఈ రెండు ప్రాజెక్టుల కంప్లిట్ అయితే, దాదాపుగా, మా నియోజకవర్గానికి సాగునీరు, తాగు నీరు సరిపోవడమే కాకుండా ఇతర నియోజక

వర్గాలకు కూడాపోయే అవకాశం వుంది . దయచేసి, హరిష్ అన్నగారు మన రాష్ట్రంలో ఇబ్బంధి లేకుండా ప్రజలను ఒప్పించి, వారికి భూముల నష్టపరిహారం ఇవ్వాలి. ప్రభుత్వం తరఫున ప్రజలు మనకు సహకరించే విధంగా అక్కడ వాతావరణం వుంది. చొప్పదండి నియోజకవర్గం అభివృద్ధికి దూరంగా వుంది. అది ఒక ఎడారి ప్రాంతం. అడవి ప్రాంతం . దానిని అభివృద్ధి ఎవరు చేయలేదు. తెలంగాణా రాష్ట్రంలో ప్రాజెక్టులను అభివృద్ధి చేస్తారనే విశ్వాసం మా ప్రజలకు వుంది. ముఖ్యంగా, అన్న హరీష్‌రావుగారు గతంలో ఎం ఎల్ ఎ గా వున్నప్పుడు చాలాసార్లు మా కొటారం రిజర్వాయరు గురించి బడ్జెట్‌లో ఇప్పటివరకు కోటి అరపై లక్షలు ఇప్పించారు. ఇప్పుడు అధికారంలో వున్నాం కాబట్టి, ఎవరికి అవకాశం లేకుండా ప్రాజెక్టు కంప్లీట్ చేసి, ప్రజలను ,రైతులను ఆదుకుంటారనే విశ్వాసం నాకువుంది అధ్యక్షా,

శ్రీ టి . హరిష్‌రావు:- అధ్యక్షా, గౌరవ సభ్యురాలు, మొదటిసారి ఎన్నికైనా అయినా, చాలా చక్కగా తన నియోజకవర్గ సమస్యలు, ప్రజల పక్షాన ప్రస్తావించారు. ఈ ప్రాజెక్టు 2009 లో వాస్తవానికి రూ.185 కోట్లు తో మంజూరు అయింది. టెండర్ల వాల్యూ మైనస్ 21 శాతంతో పోయి 139 కోట్ల రూపాయలకు 36 నెలలు కాలంలో 2012 పూర్తి కాకున్నా వేల ఎకరాలకు నీరు ఇవ్వడం జరిగింది. ఇప్పటివరకు ఆ కొరటాపల్లి గ్రామంలో పనులు ముందుకు సాగడం లేదు. కొరటాపల్లి గ్రామంలో 780 ఎకరాలు ల్యాండు ఎక్విజిషన్ చేయవలసి వుంది. మొత్తం నాలుగు వందల ఇళ్లు ముంపునకు గురి అవుతున్నాయి. వంద శాతం ముంపుకు గురిఅవుతున్నాయి. రాముడుగు గ్రామంలో 447 ఇళ్లు ముంపునకు గురి అవుతున్నాయి. 1300 ఇళ్లు గురి అవుతున్నాయి. ఆ ఊరిలో వున్న 1300 ఇళ్లల్లో 321 ఇళ్లు ముంపుకు గురి అవుతున్నాయి. రాముడుగు గ్రామంలో 24.7 శాతం ముంపుకు గురి అవుతున్నది షా నగర్‌లో 468 ఎకరాలు ల్యాండు ఎక్విజిషన్‌తో అక్కడ వున్న 617 ఇళ్లల్లో 78 ఇళ్లు ముంపునకు గురి అవుతున్నాయి. అది 12.6 శాతం. గౌరవ శాసనసభ్యులు చెప్పినట్లు, గత ప్రభుత్వం గ్రామస్థులను కన్‌విన్సు చేయకపోవడంవల్ల ప్రాజెక్టు కుంటుపడిన మాట వాస్తవం. ఈ మధ్య ముఖ్యమంత్రిగారు కొత్త ల్యాండు ఎక్విజిషన్ పాలసీకి తుదిరూపం ఇవ్వడం జరిగింది. డి . నొటిఫికేషన్ కూడా ఇష్యూ చేశాము. 15 రోజులలో ల్యాండు ఎక్విజెషన్ మీద సూచనలు కోసం ప్రభుత్వం తరఫున నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. కొత్త ల్యాండు ఎక్విజిషన్ పాలసి ప్రకారంగా వారికి అనుకున్నదానికి దగ్గరగా ప్రభుత్వం తరఫున నష్టపరిహారం ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నాము. వారు కోరినట్లుగా ఈ రోజు కరీంనగర్ జిల్లా కలక్టరుగారికి ఆదేశాలు ఇచ్చి గౌరవ సభ్యురాలు, గ్రామస్థులతో ఒక సంయుక్త సమావేశాన్ని ఏర్పాటుచేసి ఈ సమస్యను వీలైనంత తొందరగా వేగవంతంగా పరిష్కరించడానికి ప్రభుత్వం తరఫున అన్ని రకాల ప్రయత్నాలు చేస్తామని గౌరవసభ్యురాలికి తెలియచేస్తున్నాను. పోతారం, నారాయణపూర్ గురించిన సమస్యను ప్రస్తావించారు. ఆ ప్రశ్న డైరెక్టుగా సంబంధం లేకపోయినప్పటికీ కూడా ఛీఫ్ ఇంజనీరుగారికి ఆదేశాలు ఇచ్చి అక్కడవుండే ల్యాండు ఎక్విజిషన్ స్పెషల్ ఆఫీసర్లతో మాట్లాడడానికి సంయుక్త సమావేశాన్ని ఏర్పాటు చేసి, ప్రాజెక్టులను వేగవంతంగ పూర్తి చేస్తమని తెలియజేస్తున్నాను.

శ్రీ కొప్పుల ఈశ్వర్ (ధర్మపురి) :- రెండు ప్రాజెక్టులకు సంబంధించి చెపుతాను. నాకు తెలిసినంతవరకు 2,3 సంవత్సరాల క్రితం పోతారం ప్రాజెక్టుకు పూర్తిగా అనుమతులు వచ్చాయి. ప్రభుత్వం నుంచి నిర్మాణం కోసం నిధులు మంజూరు అయిన ప్రాజెక్టు ఇది. ఇప్పటి వరకు ప్రాజెక్టుల నిర్మాణానికి అనుమతులు లేకుండా నిధులు లేకుండా ప్రాజెక్టుల నిర్మాణం జరగడం వల్ల మనం వెనుకంజలో వున్న పరిస్థితులు వున్నాయి. రెండు ప్రాజెక్టులు నిజంగా, 20వేల ఎకరాలకు సాగునీరు, తాగునీరు అందించే ప్రాజెక్టు. నా నియోజకవర్గంతోపాటు ధర్మపురి నియోజకవర్గంలోని పగడపల్లి , ధర్మారంలో దాదాపు 6000 ఎకరాలకు నీరు అందించే ప్రాజెక్టు. ప్రయత్నం జరుగుచున్నది. గత ఒకటి, రెండు సందర్భాలలో కొరాటుపల్లి, గ్రామస్థులను కన్విన్సు చేయడం జరిగింది . పుర్తిగా, ఒకే ఒకగ్రామం వారు వ్యతిరేకిస్తున్నామ. మిగతా వారు అనుకూలంగా వున్నారు. దీనికింద టేల్ ఎండు గ్రామలున్నాయో, ఎస్ఆర్ఎస్‌పి కింద నీరు వచ్చే అవకాశం లేదు. ఈ మోతే ప్రాజెక్టు నిర్మాణం వల్ల రెండు నియోజక వర్గాలలో దాదాపుగా అన్ని గ్రామాలకు ప్రయోజనం చేకూరే అవకాశం వుంది. మంత్రిగారిని కోరుచున్నాను. ఒక ప్రత్యేకమైన సమావేశాన్ని ఏర్పాటు చేసి, ఆ గ్రామస్థులను తప్పకుండా ఒప్పించి, మెప్పించి, జాయింటు కలక్టరుగారికి ఆదేశాలు ఇచ్చి, సత్వరమే పూర్తి చేయాలని మంత్రిగారిని కోరుచున్నాను .

**10.15 ఉ.** శ్రీ టి . జీవన్ రెడ్డి (జగిత్యాల):- గౌరవ ముఖ్యమంత్రి గారికి తెలియంది కాదు. కరింనగర్ జిల్లాలో మోతె రిజర్వాయర్, మిడ్ మానేరు నిర్మాణం పురోగతిలో వుంది. మిడ్ మానేరు నిర్మాణానికి సంబంధించి భూములు కోల్పోయిన నిర్వాసితులు ఎవరైతే వున్నారో, భూసేకరణ జరిపి దాదాపు నాలుగు సంవత్సరాలు కావస్తున్నది. దాదాపు ఇంకా రెండు వేల ఎకరాలకు ఏవిధమైన చెల్లింపులు జరగలేదు. తీవ్రమైన ఆందోళనతో వున్నారు.

మంత్రిగారు వారితో సమావేశం కూడా నిర్వహించారు. సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామని చెప్పారు. పరిష్కరిస్తామన్నారు. ఇంతవరకు కూడా ప్రభుత్వం వైపు నుంచి ఏమి చర్య చేపట్టారో క్లారిటి లేకపోవడం వల్ల వారంతా తీవ్రమైన ఆందోళతో వున్నారు. భూ సేకరణ చట్టంలో మార్పు వచ్చింది . ల్యాండు ఎక్విజిషన్ యాక్టు కొత్తగా రూపు దిద్దుకుంటున్నది. భూములు కోల్పోయిన వారికి కొత్త భూ సేకరణ చట్టం ద్వారా వారికి మెరుగు అయిన ప్యాకేజి లభించే అవకాశం వుంది. భూసేకరణ నలుగు సంవత్సరాల కింద చేపట్టినా, ఇంతవరకు ఏవిధమైన చెల్లింపులు ప్రభుత్వం వైపు నుంచి జరగలేదు . కొత్త చట్టాన్ని అన్వయిస్తే, వారికి మెరుగైన ప్యాకేజీ లభించే అవకాశం ఉంటుంది. కొత్త చట్టాన్ని వర్తింపచేయాలి. 18 సంవత్సరాలు దాటిన యువతి, యువకులకు ఎన్విరాన్‌మెంట్ వేజెస్ ఇవ్వాలి. ఇది కేవలం యువకులకు మాత్రమే ఇస్తున్నారు. యువతులను పరిగణలోకి తీసుకోవడం లేదు. యువతులను కూడా పరిగణలోకి తీసుకుని ఇవ్వాలి . ఇళ్లు కోల్పోయిన వారికి ఒప్పందం ప్రకారం కేవలం రూ. 53 వేలు చెల్లించే విధంగా వుంది. ప్రభుత్వం కొత్తగా ఇళ్లు నిర్మాణం చేసి, మూడు లక్షల 50 వేలు ఇవ్వాలి. ఇళ్లు, భూములు కోల్పోయారు కాబట్టి, ఆస్థిపాస్థులు కోల్పోయిన వారందరికీ కూడా రూ.53 వేలు గత ప్రభుత్వం ఇచ్చింది. మూడు లక్షల 50 వేలు ఇచ్చే విధంగా బడ్జెట్ అమలు చేయాలి. ముఖ్యమంత్రిగారు ఈ బడ్జెట్‌ను పెంచాలి . ప్రత్యేకమైన సమస్య వుంది. ఈ భూములు కోల్పోయిన నిర్వాసితులకు సంబంధించి రాబోయే కాలంలో చర్యలు చేపట్టి, వారిని ఆదుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. నీటిపారుదల శాఖ మంత్రిగారు దీనిని పరిష్కరించాలని విజప్తిచేస్తున్నాను .

శ్రీమతి బోడిగ శోభ:- గౌరవ ముఖ్యమంత్రిగారు కరీంనగర్ జిల్లాకు వచ్చినప్పుడు ఈ సమస్యను తీసుకోవం జరిగింది . ముఖ్యమంత్రి హామి ఇచ్చారు. మిడ్ మానేరు కంప్లిట్ చేస్తామన్నారు. వారు అంతా నష్టపోయారు.

(అంతరాయం)

శ్రీ టి . హరీష్‌రావు:- గౌరవ సభ్యులు శ్రీ కొప్పుల ఈశ్వర్‌గారు చెప్పినట్లు, ఈ మోతె వాగు ప్రాజెక్టు చాలా ప్రధానమైన ప్రాజెక్టు. వాస్తవానికి ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుకు లింకు వుంది. అయితే ప్రభుత్వం ప్రత్యేకమైన చొరవ తీసుకుని ఈ ప్రాజెక్టును పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తున్నది. ఈశ్వర్‌గారు చెప్పినట్లుగా చొప్పదండి నియోజకవర్గంతోపాటు ధర్మవరం నియోజకవర్గంలో దాదాపు 50 వేల ఎకరాలకు నీరు అందించే అవకాశం వుంది. ధర్మపురి మండలంలో పెగడ పల్లి మండలంలో నర్సిమ్మన్ పేటలో 420 ఎకరాలకు, అయితుపల్లి లో 870 ఎకరాలు, నందగిరి గ్రామంలో 455 ఎకరాలకు నీరు అందించే అవకాశం వుంది. ధర్మవరం మండలంలో రెండు గ్రామాలు పత్తిపాక, మల్లాపురం గ్రామంలో మూడు వేల ఎకరాలకు నీరు అందించే అవకాశం వుంది. ఈశ్వర్‌గారు చెప్పినట్లుగా, ప్రత్యేకమైన దృష్టి పెట్టుకొని వారి నియోజకవర్గంలో కలెక్టరుగారు నిర్వహించే సంయుక్త సమావేశంలో, శ్రీమంతి శోభగారు, మీరు పాల్గొనాలి. ముఖ్యమంత్రిగారు తీసుకునే దాంట్లో ఎస్‌సి, ఎస్‌టి,లకు నాలుగవ వంతు నష్టపరిహారం ఇచ్చే విధంగా నిర్ణయం తీసుకోండి. ఇతరులకు మూడవ వంతు ఇస్తున్నారు. రామడగులో మొత్తం ఎస్‌సి కాలని పోతుంది. వారికి ఎక్కువ నష్టపరిహారం ఇచ్చే అవకాశం వుంది. ఆ రకంగా ఎక్కువ చొరవ చూపి దీనిని పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తాము. గౌరవనీయులు జీవన్‌రెడ్డిగారు చెప్పారు. ఈ మధ్యలో పంచాయతిరాజ్ శాఖామంత్రిగార్ని, సర్పంచులు, ఎంపిడిసిలు, జడ్‌పిటిసిలు, ప్రజాప్రతినిధులు కలిసిఅందరిని కూడా పిలిచి అధికారులతో ఒక సమావేశం ఏర్పాటు చేసాము. ఆ సమావేశంలో కరింనగర్ జాయింటు కలెక్టరుగారు, ల్యాండు ఎక్విజిషన్ ఆఫీసర్సుని అందరిని పిలిచాము. డేట్ కూడా ఇచ్చాము. దానిని అత్యంత వేగవంతంగాచేయాలని చెప్పాము. బడ్జెట్‌లో కూడా రూ. 200 కోట్లు ప్రతిపాదించాము. ప్రభుత్వం చాలా సీరియస్‌గా వుంది . పనులు చేసే విషయంలో కాంట్రాక్టరును పలిచి మాట్లాడతాము. నాలుగు వందలు క్యూబిక్ మిటర్లు పూర్తి చేయాలని టార్గెట్ పెట్టడం జరిగింది. నెలకు వెయ్యి క్యూబిక్ మిటర్లు టార్గెట్ పెట్టాము . పనులు పెండింగు పెట్టకూడదు. ముంపునకు గురైన గ్రామాలు ఏవైతే వున్నాయో, ఆ గ్రామస్థులకు పూర్తి స్థాయిలో వెనువెంటనే, నష్టపరిహారం చెల్లించడానికి ప్రభుత్వం అన్ని రకాలుగా స్టెప్స్ తీసుకుంటున్నది. గత ప్రభుత్వం హయాంలో చాలా అవకతవకలు జరిగినమని పుంఖానుపుంకాలుగా పత్రికల్లో వార్తలు వచ్చాయి. చాల ఆలస్యం అయిన మాట వాస్తవం అయినప్పటికి, వున్నదాంట్లో ట్రాన్స్‌పరెంటుగా పూర్తిస్థాయిలో అత్యంతవేగవంతంగా ప్రభుత్వం పెద్ద ఎత్తున నష్టపరిహారం చెల్లించడానికి అన్నిరకాల చర్యలు తీసుకుంటుందని మీద్వారా తెలియచేస్తున్నాను .

## దేవాలయాల నిర్వహణ

*62(35)– సర్వశ్రీ మంచిరెడ్డి కిషన్‌రెడ్డి (ఇబ్రహీంపట్నం), సండ్ర వెంకట వీరయ్య (సత్తుపల్లి), దయాకర్ రావు ఎర్రబెల్లి (పాలకుర్తి), మాగంటి గోపినాథ్ (జూబ్లిహిల్స్), చల్లా ధర్మారెడ్డి

(పరకాల):– గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) రాష్ట్రంలోని దేవాలయాలలో పూజలను చేసి, నిర్వహించడంలో అర్చకుల ఇబ్బందులను ప్రభుత్వం గుర్తించిందా;

(ఆ) అయితే, ఆ వివరాలేమిటి;

(ఇ) రాష్ట్రంలో అర్చకులకు సహాయం చేయడానికి, దేవాలయాల నిర్వహణకు తీసుకున్న చర్యలేమిటి?

ముఖ్యమంత్రి (శ్రీ కె. చంద్రశేఖర రావు):– (అ) అవునండి.

(ఆ) ధూప, దీప నైవేద్యం సమకూర్చే స్థితిలో లేని కొన్ని దేవాలయాలను గుర్తించడమయింది. సర్వశ్రేయో నిధి క్రింద ధూప దీప నైవేద్యం పథకం రూపేణా అర్చకుల వేతనం కోసం రూ. 1,500/–లు, ధూప, దీప, నైవేద్యం కోసం రూ. 1,000/–లతో కలిపి నెలకు రూ. 2,500/–ల మొత్తాన్ని సమకూర్చడమయింది.

(ఇ) అర్చకుల & ఇతర ఉద్యోగుల సంక్షేమ నిధి ట్రస్టు క్రింద, వైద్య ఖర్చుల తిరిగి చెల్లింపు, వివాహానికై రుణం, గృహ నిర్మాణ రుణం, మరణానికి ఎక్స్‌గ్రేషియా, విద్యా రుణం, మున్నగువంటి కొన్ని సంక్షేమ పథకాలను అర్చకులకు కల్పించడమయింది. ధూప, దీప, నైవేద్యం పథకం క్రింద తగు సహాయాన్ని సమకూర్చుతూ, దేవాలయాలను నిర్వహించడమవుతున్నది. తదుపరి, దేవాలయాలకు పునరుద్ధరణ అవసరమైనపుడల్లా సర్వశ్రేయో నిధి నుండి దేవాలయాల పునః నిర్మాణం/ పునరుద్ధరణ కోసం నిధులను సమకూర్చడమయింది.

శ్రీ చల్లా ధర్మారెడ్డి:- థాంక్యూ అధ్యక్షా, దేవాలయాల గురించి మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు. తెలంగాణా సంస్కృతిని అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో ప్రియతమ ముఖ్యమంత్రిగారు బతుకమ్మ, బోనాలు పండగలను రాష్ట్ర పండగలుగా ప్రకటించారు. ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలుపుతున్నాను. తిరుమల తిరుపతి లాగా మన తెలంగాణా ప్రాంతాం ఏర్పడిన తరువాత అదే స్థాయిలో మన తెలంగాణాలో కూడా దేవాలయాలను డెవలప్‌చేయాలనే ఉద్దేశ్యంతోమొట్టమొదటి సారిగా యాదగిరి గుట్టను అభివృద్ధి చేయాలని గౌరవ ముఖ్యమంత్రిగారు నిర్ణయం తేసుకున్నందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు. అక్కడే, 400 ఎకరాలు నర్సింహస్వామి పేరుతో అభయారణ్యం, పార్కులు 1600 ఎకరాలలో ధ్యాన మందిరాలు, వేదపాఠశాలలు ఏర్పాటు చేసి గుట్ట గోపురాన్ని స్వర్ణంగా మార్చడానికి ప్రయత్నంచేస్తున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. యాదగిరి గుట్ట అభివృద్ధి గురించి రూ.100 కోట్లు కేటాయించారు. ఈ సంవత్సరం గోదావరి పుష్కరాలకు కూడా పెద్ద ఎత్తున నిర్వహించాలని ఉద్దేశ్యంతో 100 కోట్లు కేటాయించారని చెప్పారు. రాష్టంలో చాలా దేవాలయాలున్నాయి. నిజంగా దేవాలయాలలో పుజలు చేసే అర్చకులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను అధిగమించడానికి ప్రభుత్వం తేసుకున్న నిర్ణయం ఎమిటంటె, వెయ్యి రూపాయలు జీతం అని చెప్పారు. అర్చకులకు 1500 అని చెప్పారు. వెయ్యి రుపాయలు ధూపదీపాలకు అన్నారు. వారికి ఇంకా కొంత పెంచాలని ఈ సందర్భంగా కోరుచున్నాను. నిజానికి అర్చక కుటుంబాలలో చాలా మంది పేదవారున్నారు. కొన్ని గుళ్లలో వున్నవారు బాగానే వున్నారు. ఆదాయం లేని కుటుంబాలను గుర్తించి వారికి ప్రభుత్వం సహాయం చేయాలి. ప్రభుత్వం తరపున బరోసా ఇవ్వాలి జీతభత్యాలు పెంచాలని కోరుచున్నాను. అర్చకులు కూడా మొన్నటి తెలంగాణా ఉధ్యమంలో పాల్గొన్నారు. యాదగిరి గుట్ట తోపాటు, తెలంగాణాలోని ప్రధానంగా వున్న బాసర జ్ఞానసరస్వతి, వేములవాడ రాజరాజేశ్వరి దేవాలయాలు, ముఖ్యంగా భద్రకాళి దేవాలయం పవిత్రమైనది. ఆ దేవాలయాన్ని కూడా ఇంకా డెవలప్ చేయాలని కోరుచున్నాను. వరంగల్లును పర్యాట కేంద్రంగా మార్చాలి. రామప్ప దేవాలం గాని, వేయి స్థంభాల గుడి కాని, కాకతీయుల ఫోర్టు గాని, సమక్క, సారక్క జాతరగాని వరంగల్లులో వున్నాయి. అది ఎంత పెద్ద ఎత్తున జరుగుతుందో మీకు తెలుసు. వాటిని స్టేట్ ఫెస్టివల్స్‌గా గుర్తించాలని కోరుచున్నాను. మన దగ్గర అయినవోలు మల్లన్న దేవాలయం వుంది. ముఖ్యంగా హైదరాబాదు పట్టణ వాసులు తప్పకుండా వచ్చిపోయె దేవాలయం. దానిని కూడా చాలా డెవలప్ చేయాలి. అది చాలా పురాతనమైనది. మా నియోజకవర్గంలో వుంది. సమ్మక్క, సారక్క అగ్రంపాడులో వుంది . 20 లక్షల మంది వస్తారు. దానికి ఎలాంటి సౌకర్యాలు లేవ . వాటర్ లేదు, బాత్‌రూములు లేవు. అక్కడ ఆ జాతరలో వసతులు పర్మనెంటు చేయాలని మీద్వారా కోరుచున్నా. కొమ్మల లక్ష్మి నరసింహస్వామి దేవాలయం కూడా వుంది, దానిని డెవలప్ చేయాలి.

(అంతరాయ)

ఆ దేవాలయాన్ని అభివృద్ధి చేయడం వల్ల ఆదాయం పెరుగుతుంది. ముఖ్యంగా, అలాగే, నా నియోజకవర్గంలో ప్రగతి సింగారం వుంది. అక్కడ నేను సీతారామస్వామి దేవాలయాన్ని పునరుద్ధరణ చేసి కట్టాను. చాలా సంతోషంగావుంది. ఎంతో మంది

కంట్రిబ్యూషన్స్ ఇచ్చారు కాని ఇంతవరకు CGF నిధులు శాంక్షన్ కాలేదు. తొందరగా ఇవ్వాలని కోరుతున్నాను. మన రాష్ట్రంలో చాలా దేవాలయాలు ఎండోమెంటు పరిధిలో లేవు. వీటిని కూడా ఎండోమెంటు పరిధిలోకి తీసుకువస్తే చాలా బాగా వుంటుంది. దేవాలయాలకు చాలా ఎకరాల స్థలాలు వున్నాయి. అవి అన్యాక్రాంతం అవుతున్నాయి. వాటిని ఐడెంటిఫై చేసి ఫెన్సింగ్ చేసి దేవాలయాలను కాపాడవలసిన బాధ్యత మన మీద వుంది. వాటని తొందరగా సేకరించి హరితవనాలు పెంచితే బాగుంటుంది. పాత దేవాలయాలను ఎండోమెంటు వారు తీసుకుని డెవలప్ చేయాలని కోరుచున్నాను.

డా. కె. లక్ష్మణ్ (ముషీరాబాద్): - అధ్యక్షా, తెలుగుదేశం సభ్యుడు ధర్మారెడ్డిగారు చాలా మంచి ప్రశ్నవేశారు. రెండు, మూడు ఇంపార్టెంటు ఇష్యూజ్ వున్నాయి. తెలంగాణా రాష్ట్రంలో, కొత్తగా ఏర్పడిన రాష్ట్రంలో దేవాలయాలను పరిరక్షించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో వాస్తవంగా ఎక్కడ కూడా దేవాలయాకు సంబంధించి ఒక్క రూపాయి కూడా అందులో చూపలేదు. యాదగిరి గుట్టకు తప్ప, ఇతర దేవాలయాలకు నిధులు కేటాయించిన దాఖలాలు లేవు. వాస్తవంగా భక్తులు చెల్లించే కానుకలు, డబ్బులు ద్వారా దేవాలయాలు ఈ రోజు రాష్ట్రంలో కొనసాగుతున్నాయి. నిజంగా, చెప్పాలంటె, అర్చకులు పేదవారు వున్నారు. అందువల్ల చాలా దేవాలయాలు ధూపదీప నైవేద్యాలకు నోచుకోకుండా దయనీయస్థితిలో వున్నాయి. అర్చకులు చాలీ చాలని జీతాలతో, వారు మన హింధూ ధర్మాన్ని కాపాడుతున్నారు. ముఖ్యమంత్రిగారిని కోరుచున్నాను. "కళ్యాణలక్ష్మి" అనేది, అగ్రవర్ణాలలో వున్నపేద వరికి వర్తింప చేస్తే బాగుంటుంది. నిన్నకూడా ఈ విషయం సూచించాను మా ప్రాంతంలో చిక్కడపల్లి, సికిందరాబాదు ప్రాంతంలో వుంది. ఉదయం నుంచి అక్కడ కూర్చుని వుంటారు. అంత దయనీయస్థితిలో వున్నారు.

**10.30 ఉ.** పురోహితుల మీద ఎండోమెంట్ ఆధిపత్యం ఉండటం వల్ల వారు నలిగిపోతున్నారు. నేను మీ ద్వారా మంత్రిగారికి తెలియజేసే విషయం ఏమిటంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేవాలయాలలోని అర్చకులకు, పనిచేసే సిబ్బంది అందరికి నేరుగా ట్రెజరీల ద్వారా జీతాలు చెల్లించాటానికి గొప్ప ఔదార్యంతో ముందుకు రావాలని కోరుకుంటున్నాను. అలా కాకపోయినట్లయితే వారందరు అధికారుల కబంద హస్తాలలో చిక్కుకపోతారు.

తిరుపతి వెంకటేశ్వర స్వామి ఆలయం తరువాత అంత గొప్ప ఆలయం చిక్కడపల్లిలో ఉన్నటువంటి వెంకటేశ్వర స్వామి ఆలయం. అది నా నియోజకవర్గంలో ఉన్నది. ఈ మధ్య కాలంలో ఆ ఆలయ ట్రస్టీ ఆలయాన్ని తన కబంద హస్తాలలోకి తీసుకొని ఏరకంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారనే విషయాన్ని స్వయంగా నేను ఆలయ వెల్ఫేర్ సంఘం వారితో కలిసి ముఖ్యమంత్రిగారికి విన్నవించాను. దేవాలయానికి 2680గజాల భూమి ఉన్నది కానీ అది ఇప్పుడు 900 గజాలకు మాత్రమే పరిమితమైంది, మిగతా భూమి మొత్తం కూడా కబ్జాకు గురయ్యింది. దయచేసి మంత్రిగారు విచారణ జరిపించి ఆ భూమిని దేవాలయ పరిధిలోకి తీసుకురావాలని కోరుతున్నాను.

రెండో విషయం కట్టమైసమ్మ మందిరం. ఆ రోజు అక్కడ ఉన్నటువంటి చెరువును కట్టడి చేయడానికి కులీకుతుబ్‌షాహి హయాంలోనే ఆ మందిరం నిర్మించడం జరిగింది.బోనాల పండుగ సందర్భంలో భక్తులు రోడ్ల మీదనే బోనాలు సమర్పించుకుని, ఫూట్ పాత్‌లపైన వంటలు వండుకోవడం మంత్రి నర్సింహారెడ్డి గారికి కూడ విధితమే. ఆలయ పరిసరాలలో ఉన్నటువంటి ప్రభుత్వ భూమిలో బోనాల పండుగ సమయంలో తాత్కాలిక షెడ్లు గురించి ముఖ్యమంత్రిగారిని కోరిన వెంటనే వారు దానికి అంగీకరించడం జరిగింది, అదేవిధంగా ఆ భూముల గురించి ఎమ్ఎల్ఏ వినతిపత్రం ఇస్తే ఆ భూమిని శాశ్వతంగా దేవాలయ ఆధీనంలోకి ఇస్తానని మాట ఇవ్వడం జరిగింది. ఒకవేళ ఇప్పటికే ముఖ్యమంత్రిగారు ఏమైనా చర్యలు తీసుకుంటే వాటి గురించి కూడా మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను. అదేవిధంగా ఆసిఫ్‌నగర్‌లోని హనుమాన్ దేవాలయం ఉంది. ఆ దేవాలయం ఒక భూకబ్జాదారుని చేతిలో ఉండిపోయింది. ఆలయం రక్షణ గురించి మా కార్పోరేటర్ బంగారు ప్రకాశ్ నిరంతరం పోరాటం చేస్తున్నారు.

ఆలయ అర్చకుల, సిబ్బంది వేతనాలు ట్రెజరి ద్వారా అందించే విషయం, ఆ దేవాలయాలని కూడా కాపాడటానికి మంత్రిగారు ఏం చర్యలు తీసుకుంటారో తెలియజేయాలని కోరుతున్నాను. తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి మన రాష్ట్రానికి రావాల్సిన కామన్ గుడ్ ఫండ్స్ రావడం లేదు కావున, టిటిడి అధికారులతో చర్చించి ఆ ఫండ్స్ మరల వచ్చే విధంగా చేయాలి మరియు దాని కోసం ఏం చర్యలు తీసుకున్నారో కూడా తెలపాలి. తెలంగాణలో ఉన్న దేవాలయాలలో ఆదాయాలను పెంచుకునే మార్గాలను కూడా చెప్పాలని మీ ద్వారా కోరుతున్నాను. మన రాష్ట్రంలో ఉన్నటువంటి

పురాతన దేవాలయాల ప్రాముఖ్యత గురించి మీకు కూడా తెలుసు, వాటిని కాపాడుకోవాల్సిన అవసరం మనకు ఉన్నది. అది వేములవాడ రాజన్న ఆలయం కావచ్చు, ఇతర దేవాలయాలు కావచ్చు. ఈ విషయాలపైన మంత్రిగారు స్పష్టంగా, వివరంగా సమాధానాలు ఇవ్వాలని ఆశిస్తున్నాను.

శ్రీమతి ఎన్. పద్మావతి రెడ్డి (కోదాడ): అధ్యక్షా, నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదములు. గౌరవ ముఖ్యమంత్రిగారు యాదగిరి గుట్ట దేవాలయ అభివృద్ధి కొరకు రూ.100 కోట్లు కేటాయించారు. నేను స్వయంగా ఒక ఆర్కిటెక్ట్‌ని. In the interest of our State, I am requesting the Government ఈ మొత్తం ప్రభుత్వం ధనం కాబట్టి ఆ మొత్తాన్ని డిజైన్ కొరకు, డెవలప్‌మెంట్ కొరకు, ఫెసిలిటీస్ కొరకు, అనుభవజ్ఞులైన వారిని నియమించి దేవాలయల నిర్మాణం చేపట్టినట్లైతే, దేవాలయాలకు కావాల్సిన వసతులు, సరైన నిర్మాణశైలిని కూడా రూపొందిచవచ్చు. ఈ దేవాలయాల అభివృద్ధిలో ఆర్కిటెక్ట్‌లకు కూడా సరైన భాగస్వామం కలిపించాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్ (సనత్‌నగర్): అధ్యక్షా, ఇది ప్రధానంగా దేవాలయాలలో మన అర్చకులకు సంబంధించిన అంశం. ఈరోజుల్లో మన దేశంలో సమాజంలో భక్తి చాలా పెరిగింది. ఇప్పటి పరిస్థితుల్లో సోమవారం నుండి సోమవారం వరకు పూజలు జరుగుతున్నాయి, ప్రతి ఆలయంలో నిండుగా భక్తులు ఉంటున్నారు. మంచి కార్యక్రమాలు జరిపించడానికి, దేవాలయాల్లో పూజలు జరిపించడానికి కావలిసింది అర్చకులు. కాని నేడు వారి పరిస్థితి చాలా దయనీయంగానే ఉన్నది. పెద్ద ఆలయాల్లో ఉండే పూజారులకు అంత సమస్యలు లేకపోవచ్చు, కాని చిన్న చిన్న దేవాలయాలోని అర్చకులకు చాలా ఇబ్బందులున్నాయి. అదేవిధంగా దేవాలయాలకు సంబంధించిన అనేక భూములున్నాయి. అవి దేవుడి భూములని అంటున్నారు. కానీ, చాలా దేవాలయాల భూములు అన్యాక్రాంతం కావడం జరిగింది.

అదేవిధంగా గౌరవసభ్యులు లక్ష్మణ్ గారు చెప్పారు చిక్కడపల్లి వెంకటేశ్వర స్వామి దేవాలయానికి 2680గజాల భూమి ఉన్నది. కానీ, అది ఇప్పుడు 900 గజాలకు మాత్రమే పరిమితమైందని, మిగతా భూమి మొత్తం కూడా కబ్జాకు గురయ్యింది. నేను మీ ద్వారా మంత్రి గారికి తెలియజేసేది ఏమంటే అర్చకుల విషయాన్ని సీరియస్‌గా తీసుకోవాలని, వారికి సంబంధించిన సంఘాలతో చర్చించి వారి సంక్షేమానికి కృషి చేయాలని కోరుతున్నాను. అదేవిధంగా దేవాలయాలకు సంబంధించి స్పెషల్ డ్రైవ్‌ను కూడా ఏర్పాటు చేస్తే మరింత సమాచారం లభిస్తుంది.

శ్రీ ఆర్. బాలకిషన్ (మానకొండూర్): అధ్యక్షా, దేవాలయాల నిర్వహణ అనేది తెలంగాణ తొలి నిర్మాణంలో చాలా ప్రాముఖ్యం కలిగింది. సమైక్యాంధ్ర పాలనలో ప్రజలే కాకుండా దేవాలయాలు, దేవాలయాలలో పనిచేసే అర్చకులు కూడా నిరాధరణకు గురయ్యింది. తెలంగాణ రాష్ట్రం వస్తే తెలంగాణ సుస్వప్నం అవుతుందని, దేవాలయాలు, దేవాలయల్లో పనిచేసే అర్చకుల పరిస్థితి మెరుగువుతుందని ఎన్నోసార్లు భరోసా ఇవ్వడం జరిగింది. ఎవరైనా సాధారణంగా దేవాలయానికి వెళ్తే దేవునికి దండం పెడుతారు కానీ దేవడిని పూజించే అర్చకులు మాత్రం రాజకీయ నాయకులకు దండం పెట్టడం మనం చూస్తునే ఉన్నాము. నా మానకొండూరు నియోజకవర్గంలో నల్లగొండలో కాకతీయుల కాలంలో నిర్మించిన అతి పురాతన, గొప్ప మహిమ గల లక్ష్మి నర్సింహస్వామి దేవాలయం ఉంది. ఆ మహిమగల దేవాలయానికి ప్రతి వారం అనేక మంది భక్తులు వస్తుంటారు. గతంలో ప్రజలు భాదలు చెప్పుకోడానికి దేవుడొక్కడే దిక్కయిన సందర్భాన్ని మనం అనేక సార్లు చూశాం.

గత ప్రభుత్వాల కాలంలో ఆ దేవాలయ భూములన్నీ అక్కడ ఉన్నటువంటి ఒక రాజకీయ నాయకుడు తన పేరు మీద రాయించుకోవడం జరిగింది, అర్చకుడు మాత్రం అనాధగా మిగిలిపోయాడు. నేను మొదటిసారిగా గుడికి వెళ్లి భాదతో తిరిగివచ్చాను. నేను గుడికి వెళ్లి దేవుడికి దండం పెట్టిన తరువాత సాంప్రదాయం ప్రకారం అర్చకుడి కాళ్లకు నమస్కారం చేస్తే అర్చకుడు తిరిగి నా కాళ్లకు దండం పెట్టి, నాకు దండం పెట్టకండి, నాకు బియ్యం తెచ్చుకోడానికి 10రూపాయలు ఇవ్వమని అడగడం జరిగింది. నేను అర్చకుడి మనోవేదనను ప్రత్యక్షంగా చూడటం జరిగింది. ఇప్పటివరకు కూడా తెలంగాణ లో దేవుళ్లకు ఉన్నటువంటి కష్టాలు మనుషులకు కూడా లేవనుకుంటాను.

ఈ రోజు బెజ్జంకి మండలంలోని లక్ష్మి నర్సింహస్వామి ఆలయానికి దర్శనం కోసం చాలా మంది భక్తులు హైదరాబాదు నుంచి వస్తారు. ఇక్కడి దేవుని భూములు మొత్తం కూడా అన్యాక్రాంతం జరిగి చివరకు గుట్ట మాత్రమే మిగిలి ఉంది, మనం ఈ గుట్టను పునరుద్ధరించుకోవాల్సిన అవసరం ఉన్నది. తెలంగాణ భారీ బడ్జెట్‌లో దేవాలయాలకు కూడా భారీ మొత్తాన్ని కేటాయించి దేవాలయాలను, అర్చకులను కాపాడాలని కోరుతున్నాను.

శ్రీ ఈటల రాజేందర్ (ఆర్థిక శాఖ మంత్రి): అధ్యక్షా, ఈ సభలో మాట్లాడడానికి అవకాశం ఇస్తే, 120 మంది సభ్యులు కూడా మాట్లాడతారు. మన గౌరవ ముఖ్యమంత్రి గారు, ఈ విషయంలో చాలా శ్రద్ధ వహించేటటువంటి ముఖ్యమంత్రి. మాలాంటి కరుడుగట్టిన కమ్యూనిస్టులను కూడా అక్కడక్కడ యజ్ఞాలలో కూర్చోబెట్టిన సంగతి చూసే ఉంటారు. రాష్ట్ర బడ్జెట్‌లో దేవాలయాలకు నిధులు కేటాయించడం చాలా తక్కువ సార్లు జరిగిందనుకుంటాను.

మన తెలంగాణ ప్రభుత్వం, ఖచ్చితంగా, గతంలో ఏ దేవాలయాలు నిరాధారణకు గురయ్యాయో అలాంటి గుళ్లంటిని కూడా పునరుద్ధరణ చేసుకోవాలని కృత నిశ్చయంతో ఉంది. దీనికి ఒక చిన్న ఉదాహరణగా తెలంగాణ ఉద్యమం జరుగుతున్న సమయంలో, ధర్మపురిలో గోదావరి పుష్కరాలు నిర్వహించడం జరిగింది. గోదావరి అంటేనే రాజమండ్రి కృష్ణా అంటేనే విజయవాడ అనే సందర్భంలో గోదావరి తెలంగాణా ప్రాంతంలో ఉన్నదని చెప్పటానికి, ఆనాడు మా కొప్పుల శివన్న ప్రాతినిధ్యం వహిస్తున్న ధర్మపురిలో మనం సొంతంగా డబ్బులు సమకూర్చుకొని పుష్కరాలను నిర్వహించి ఆనాటి ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది. తెలంగాణా ఉద్యమంలో సకల జనుల సమ్మెలో భాగంగా కేవలం ఎమ్మార్వో, ఎంపిడివో ఆఫీసులు మాత్రమే తాళాలు వేయలేదు, బడి గంట ఒక్కటే కాదు గుడి గంట కూడా మోగనటువంటి చరిత్ర మనది. ఆ తెలంగాణ ఉద్యమాన్ని ఆశీర్వదించిన పరిస్థితులు ఉన్నాయి. అనేక సార్లు అర్చకులు ఆంధ్ర ప్రదేశ్ విచ్ఛిన్నమవుస్తు తెలంగాణా ప్రాప్తిరస్తు అని ఆశీర్వదించడం జరిగింది.

**10.45 ఉ.** గౌరవ ముఖ్యమంత్రిగారు స్వయంగా యాదగిరి గుట్ట లక్ష్మీ నర్సింహస్వామి దేవాలయానికి వెళ్లారు. ఆ దేవస్థానం కోసం బడ్జెట్‌లో రూ.100 కోట్లు మొట్టమొదటి సారిగా కేటాయించిన విషయాన్ని మరచి పోకూడదు. మా సున్నం రాజయ్యగారు కమ్యూనిస్టు పార్టీకి చెందిన వారు కావచ్చు. రేపు భద్రాచలం రామాలయాన్ని కూడా గొప్పగా డెవలప్ చేయాలని చూస్తున్నాము. కరీంనగర్ జిల్లాలో మా కొండగట్టు అంజన్న, వేములవాడ రాజన్న, కాళేశ్వరం దేవాలయాలు మరియు ప్రాశస్త్యము ఉన్న అనేక దేవాలయాలు చాలా ఉన్నాయి. వాటి అభివృద్ధి మాత్రమే కాకుండా, అందులో పని చేస్తున్న అర్చకుల జీతభత్యాలకు మరియు వారి సమస్యలకు సంబంధించి 1997లో సుప్రీంకోర్టు వాటిని సమీక్షించి, ఖచ్చితంగా వారికి ఒక ఫండ్‌ను ఏర్పాటు చేసి వారిని ఆదుకోవలసిన అవసరం ఉందని తీర్పు ఇచ్చింది. దానికనుగుణంగా జీఓ నెం.857, తేది 8.10.1997లో వచ్చింది. కాని అది 2002వ సంవత్సరం నుండి అమలవుతుంది. ఇప్పటికీ వారికి రూ.1500ల వేతనం, ధూపదీప నైవేద్యాలకు రూ.2005లు మాత్రమే ఇస్తున్నారు. అది ఏ మాత్రం సరిపోవడం లేదు. తెలంగాణ ప్రాంతంలో గుళ్ల నుండి ఆదాయం తక్కువ వస్తున్నప్పటికీ, సిజిఎఫ్ నుండి అనేక నిధులు శాంక్షన్ అయినా ఇచ్చే పరిస్థితి లేదు. అనేక మంది దాతలు ముందుకు వచ్చే ఆస్కారం ఉంది. కొన్ని వేల కోట్ల రూపాయలు భూమి, సంపద, ఈ దేవాలయాలకు ఉంది కాబట్టి కొన్ని లీజులు కూడా నడుస్తున్నాయి కాబట్టి పూర్తి స్థాయిలో సమీక్ష చేసి ఆదాయం పెంచుకునే ఏర్పాటు చేస్తాము. ఇప్పటికి కొన్ని వివాహాలు జరిపించడానికి రుణాలు ఇచ్చి సదుపాయం చేయడం జరిగింది. కుమార్తె వివాహానికి ఇంతకుముందు రూ.60 వేలు, కుమారుని వివాహానికి రూ. 40వేలు, అర్చకుని సోదరి వివాహానికి రూ.30 వేలు, స్వంత వివాహానికి రూ.20వేలు మొదలైన వాటినన్నిటినీ రూ. లక్ష రుణం సమకూర్చాలని మా ప్రభుత్వం నిర్ణయించింది. వారికి మెడికల్ రీఇంబర్స్‌మెంట్ ఇంతకు ముందు కేవలం రూ.75వేలు మాత్రమే ఉండగా దానిని ఇప్పుడు రూ.2 లక్షలకు పెంచడం జరిగింది. రూ.2 లక్షలకు పైబడి ఖర్చు అయితే దానిని కమిటీ ఆమోదించి, దానిని కూడా ఇవ్వాలని ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. పిల్లల ఉపనయనం చేసే సందర్భంలో రూ.10వేలు గ్రాంట్ ఇచ్చేది. దానిని రూ.25 వేలకు పెంచడం జరిగింది. ఉపనయనం అయిన తరువాత అర్చకత్వానికి సంబంధించిన ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత పొందితే రూ.25 వేలు ఫిక్స్డ్ డిపాజిట్లు వర్తింప చేస్తున్నాము. అర్చకుల నుండి ఇతర ఉద్యోగుల నుండి వస్తున్న విజ్ఞప్తుల మేరకు గ్రాట్యుటీ మొత్తంలో రూ.50 శాతం నగదు రూపంలో, 50 శాతం ఫిక్స్డ్ రూపంలో మంజూరు చేయడానికి నిర్ణయించాము. అర్చకులు, ఇతర ఉద్యోగుల నెలసరి జీతం రూ.5వేలు ఉన్న వారికి వృత్తి విద్య కోర్సులలో చదువుకు గతంలో రూ.25 వేలు రుణం ఇస్తున్నాము. దానిని రూ.30 వేలకు పెంచాలని నిర్ణయించడం జరిగింది. వారికి ఇంజనీరింగులో 5వేల లోపు ర్యాంకు, మెడికల్‌లో 2వేల లోపు ర్యాంకు వచ్చిన వారికి పూర్తి స్థాయిలో హాస్టల్ వసతి, ఫీజుకు సంబంధించి గవర్నమెంట్ చెల్లించాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది.

కొంతమంది గౌరవ సభ్యులు దేవాలయ భూములు, వ్యవసాయ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని అన్నారు. వాటి గురించి సమీక్ష చేస్తాము. నిర్లక్ష్యం చేయబడ్డ పురాతన దేవాలయాలను, ట్యాంక్‌బండ్ దగ్గర ఉన్న మైసమ్మ గుడికి డబ్బులు

సమకూర్చే ప్రయత్నం చేస్తాము. తెలంగాణరాష్ట్రంలో ఇప్పటి వరకు ఆదాయం వచ్చే పెద్ద పెద్ద దేవాలయాలు లేవని మీకు కూడా తెలుసు. రూ.20లక్షల ఆదాయం పైబడి ఆదాయం ఉన్న వాటికి 3 శాతం కలెక్ట్ చేస్తున్నాము. వాటిని సమీక్ష చేసి ప్రభుత్వం డైరెక్ట్‌గా నిధిని ఏర్పాటు చేయడమా లేక దాతల నుండి ఏర్పాటు చేసుకోవడమా లేదా వాటి నుండి వచ్చే వాటి ద్వారా అవన్నీ జమ చేసుకొని దేవాలయాల పునరుద్ధరణకు తప్పకుండా ప్రభుత్వం చర్యలు చేపడుతుంది. ఇప్పటికే రూ.45 కోట్లు బకాయిలు పడింది. గ్రామీణ ప్రాంతాలలో రామాలయాల కోసం రూ.3 లక్షల చొప్పున రూ.20 వేలు డిపాజిట్ చేసే స్కీమ్ దానిని రూ.50 వేలకు పెంచి, ఆ భూమి యజమాని రూ.3 లక్షల నుండి రూ.5 లక్షలు ఇస్తే ఆ భూమి పెరిగిన ధరలకు అనుగుణంగా దానిని కూడా పెంచుకొనే ఆస్కారం ఉంది. మీ అందరి ఆవేదన అర్థం అయింది. కాబట్టి దానికి అద్దం పట్టే విధంగా ప్రభుత్వం త్వరలోనే పూర్తి స్థాయిలో సమీక్ష చేసి అర్చకుల సమస్యలు, ఉద్యోగుల సమస్యలు, దేవాలయాల పునరుద్ధరణ మొదలైన వాటన్నిటికీ అతి త్వరలోనే ఒక పాలసీ నిర్ణయం తీసుకువస్తామని తెలియ చేస్తున్నాను.

శ్రీ ఎన్. భాస్కర్ రావు (మిర్యాలగూడ): అధ్యక్షా, మా నియోజక వర్గంలో ఎస్‌టిలకు సంబంధించిన వంద సంవత్సరాల కల్లెంపల్లి మైసమ్మ దేవాలయం ఉంది. వారి పూర్వీకులను గుడిలాగా నిర్మించుకొని, వారి పట్టా భూమిలో దేవాలయం నిర్మించుకుంటే, అధికారులు ఆ గుడిని హ్యాండోవర్ చేసుకొన్నారు. గౌరవ సభ్యులు రెడ్యానాయక్‌గారు కూడా ఆ దేవాలయానికి వస్తారు. పూజ చేసుకుంటారు. పోలీసులు కూడా ఎవరితోనైనా నిజం చెప్పించాలంటే ఆ తప్పు చేసిన వారిని ఆ దేవాలయానికి వచ్చి చెప్పమంటారు. ఆ గుడికి వచ్చి అబద్ధం చెప్పరు. అన్ని కులాల వారు ఆ గుడికి వచ్చి మొక్కులు తీర్చుకుంటారు. జీతం సరిపోవడం లేదని గారితో చెబితే అప్లికేషన్ పెట్టుకోమని అంటే అప్లికేషన్ పెట్టుకున్న తరువాత దానిని వారు హ్యాండోవర్ చేసుకోవడం జరిగింది. ఆ గుడిని ఎస్‌టిలకు ఇప్పించాలని మీ ద్వారా వారికి విన్నవిస్తున్నాను.

శ్రీ ఎన్. వి. ఎస్.ఎస్. ప్రభాకర్ (ఉప్పల్): ఎండోమెంట్సుకు సంబంధించిన సిబ్బంది జీతాలు నేరుగా ట్రెజరీ నుండి ఇవ్వాలని కోరాము. తెలంగాణ రాష్ట్ర సాధనలో గుడిగంటలు ఆగాయని చెప్పారు. టిఆర్ఎస్ మ్యానిఫెస్టోలో దేవాదాయ, ధర్మాదాయ వర్గానికి చెందిన ఆరు అంశాలను ప్రస్తావించారు. అర్చక నిధిని రూ.50 కోట్లతో ఏర్పాటు చేస్తామని ప్రకటించడం జరిగింది. నిన్న ఆర్థిక శాఖా మంత్రిగారు సమాధానం చెప్పేటప్పుడు కూడా ఆ అంశాన్ని కవర్ చేయలేదు. సంబంధిత మంత్రిగారు స్పష్టత ఇవ్వాలి. ఎండోమెంట్సు పెత్తనం ఎక్కువైంది. దాని స్థానంలో ధార్మిక పరిషత్ తెస్తానని ముఖ్యమంత్రిగారు అన్నారు. అదే అంశాన్ని చాలా అంశాలలో ప్రస్తావించారు. దాని గురించి ఎక్కడా స్పష్టత ఇవ్వలేదు.

శ్రీ ఎ. రమేష్(వర్ధన్నపేట): కొత్త రాష్ట్రంలో కొత్త ప్రభుత్వంలో చాలా అంశాల మీద మాట్లాడాలని అనుకున్నాను. అవకాశం రాలేదు. కాని దేవుని సమస్యపై మాట్లాడే అవకాశం కల్పించిన స్పీకర్‌గారికి, నన్ను ఇక్కడకు తీసుకువచ్చిన ముఖ్యమంత్రిగారికి, నా పక్షాన, నా నియోజక వర్గ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నాను.

వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గంలో ఐనవోలు మల్లన్న దేవాలయం చాలా ప్రసిద్ధమైంది. ఆ క్షేత్రంలో దాదాపు జనవరి 14 నుండి జాతర ప్రారంభమవుతుంది. పది జిల్లాల నుండి భక్తులు వస్తారు. ఆ గుడి నిర్లక్ష్యానికి గురైంది. అంతగా అభివృద్ధికి నోచుకోలేదు. ముఖ్యమంత్రిగారి వద్దనే దేవాదాయ శాఖ ఉంది. కాబట్టి ఐనవోలు మల్లన్న జాతరను ఘనంగా జరపాలని కోరుతున్నాను. అన్ని పార్టీల వారితో సమీక్షించి, ఆ గుడికి రోడ్లు, ఆర్‌డబ్ల్యుఎస్, విద్యుత్ సమస్యలు ఉన్నాయి. ఆ పనులను త్వరగా పూర్తి చేయాలని కోరుతున్నాను. యాదగిరి గుట్ట తరువాత ఐనవోలు మల్లన్న జాతర చాలా బాగా జరుగుతుంది. దాని కోసం ప్రత్యేక ప్యాకేజి ప్రకటించాలి. నా నియోజకవర్గంలోని హనుమకొండ మండలంలో మెట్టుగుట్ట ఆలయానికి చెందిన భూములు అన్యాక్రాంతం అయ్యాయి. ఆ భూములకు సంబంధించి కలెక్టరుగారితో సమీక్ష చేయించి, దేవాలయ భూములు దేవాలయానికి ఉండే విధంగా చేయాలి. యాదగిరి గుట్టను తిరుపతి తరహాలో చేస్తామని చెప్పడం చాలా సంతోషం. రాష్ట్ర ప్రజలంతా ధన్యవాదాలు చెబుతున్నారు. కాని ఆ గుడికి చెందిన భూమి బంజారా హిల్స్‌లో ఉంది. అది కబ్జాకు గురైంది. దానికి సంబంధించి విచారణ జరిపించి ఆ దేవాలయానికి చెందిన భూమిని ఆ దేవాలయానికే చెందేలా చేయాలని కోరుతున్నాము. తెలంగాణ రాష్ట్రంలోని దేవాలయాలకు పూర్వ వైభవం తేవాలని కోరుతున్నాము.

**11.00 ఉ.** శ్రీ ఈటల రాజేందర్: అధ్యక్షా, బాధ ఎక్కువైతే దేవుడి మీద భారం వేస్తాం. అందరికీ బాధలు వస్తాయి. అందరూ దేవునిపై భారం వేస్తారు. ఈ విషయమై మాకు లిమిటెడ్ సమాచారం వచ్చింది. ముందు ముందు మరిన్ని చర్యలు తీసుకుంటాం. మల్లన్న గురించి, బాసర సరస్వతి దేవి గురించి, జోగులాంబ గురించి ఇలా చెప్పుకుంటూ పోవచ్చు. మనకు

ముక్కోటి మంది దేవతలున్నారు. దేవాలయాలకు సంబంధించి యాభై కోట్ల రూపాయలను కేటాయించాలని మేనిఫెస్టోలో పెట్టాము. అంత కంటే ఎక్కువ డబ్బును కేటాయించేందుకు ప్రయత్నం చేస్తాము. ఆక్రమణకు గురైన దేవాలయాల భూములకు సంబంధించి కమిటీ వేసి సమస్యను పరిష్కరిస్తాము. దేవాలయాలకు సంబంధించిన భూమి లీజు విషయంలో కూడా రెగ్యులరైజ్ చేసే ప్రయత్నం చేస్తున్నాము. లీజు రేటు తక్కువ ఉన్నందున, మార్కెట్ రేటుకు అనుగుణంగా ఉండే విధంగా ప్రయత్నం చేస్తాము. ట్రెజరీ ద్వారా జీతాలివ్వాలని అంటున్నారు. అది పాలసీ మ్యాటర్. కొంచెం ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి. ఒట్టిగా అసెంబ్లీలో మాట్లాడడం మంచిది కాదు. వేరే శాఖల మాదిరిగా ఈ శాఖపై సమీక్షించుకొని దేవాలయాలను అభివృద్ధి చేసే ప్రయత్నం చేస్తామని, రామప్ప గుడి, కాకతీయులు కట్టించిన గుళ్లకు పూర్వ వైభవం తీసుకొస్తామని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు

*453-Q.- Sarvasri Koppula Eshwar, Somarapu Satyanarayana, Smt. Bodiga Shoba, Sarvasri Putta Madhukar and Muthireddy Yadagiri Reddy:- Will the Deputy Chief Minister (Revenue) be pleased to state:

(a) whether it is a fact that the government has decided to introduce new Comprehensive Land Acquisition Policy in the State;

(b) if so, the details thereon?

Minister for Revenue (Deputy Chief Minister) (Sri Md. Mahamood Ali):- (a) Yes, Sir.

(b) Orders have been issued by the Government in G.O.Ms.No. 41, Revenue (JA&LA) Department, Dt. 13-11-2014 notifying the draft Rules called “Telangana State Right to Fair Compensation and Transparency in Land Acquisition. Rehabilitation and Resettlement Rules, 2014” and inviting the Objections or Suggestions from all the persons likely to be affected within (15) days from the date on which the copies of this Notification as published int he Telangana State Gazette are made available to the public. After expiry of above stipulated period and taking into the consideration of Objections or Suggestions, the final Notification will be issued and then onwards all the Land Acquisition proceedings will be taken up as per the new LA Act, 2013.

*160-Q.- Sarvasri Ravindra Kumar Ramavatha and D.S. Redya Naik:- Will the Minister for Home be pleased to state:

(a) whether the Government will consider the proposal to release life prisoners on the occasion of formation of new State;

(b) whether representations have been received to release the life prisoners who completed remission period of five years, the prisoners suffering with prolonged illness and the old aged prisoners;

(c) if so, the measures to be taken to release the said prisoners?

Minister for Home (Sri Naini Narsimha Reddy):- (a) No, Sir.

(b) Yes, Sir.

(c) Representations are under consideration of Government.

*471-Q.- Sarvasri Muthireddy Yadagiri Reddy, B. Sanjeeva Rao, Malipeddi Sudheer Reddy and Chintala Kanaka Reddy:- Will the Chief Minister be pleased to state:

(a) whether there is any proposal to construct a new lake called Vinayaka Sagar near Indira Park;

(b) if so, the deails thereof; and

(c) the benefits likely to accrue to the people of the Twin Cities therefrom?

Chief Minister (Sri K. Chandrashaker Rao):- (a) Yes Sir.

(b) & (c) Proposal is under consideration.

*300-Q.- Smt. Kova Laxmi, Smt. Ajmeera Rekha, Sarvasri Rathod Bapu Rao and Srinivas Goud V.:- Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that the Government is contemplating to constitute a Special Commission for STs;

(b) whether there is any proposal to upgrade the existing Thandas, Girijana Adivasi Gudems and Habitations having more than 500

population into Gram Panchayat, if so, the details thereof; and

(c) the time by which the said process will be completed?

Chief Minister (Sri K. Chandrashekar Rao):- (a) Yes, Government of Telangana in its Third Cabinet Meeting held on 16-07-2014 took a decision to create a separate Commission for Scheduled Tribes int he State. In this regard, the Administrative Department in Government has initiated the process.

(b) Yes Sir. The details are appended as Annexure.

**ANNEXURE**

| Sl.No. | District | Telangana total Mandals | Telangana Total Gram Panchayats | Thandas covered in existing Mandals | No. of GPs to be bifurcated | No. of thandas and hamlet of Tribal population | New GPs proposed with a population of 500 & above and by clubbing Thandas |
|---|---|---|---|---|---|---|---|
| (a) | (b) | (c) | (d) | (e) | (f) | (g) | (h) |
| 1. | Adilabad | 52 | 866 | 41 | 196 | 737 | 224 |
| 2. | Karimnagar | 57 | 1207 | 15 | 46 | 126 | 47 |
| 3. | Khammam | 41 | 671 | 41 | 181 | 604 | 255 |
| 4. | Mahaboobnagar | 64 | 1331 | 52 | 249 | 968 | 267 |
| 5. | Medak | 46 | 1066 | 45 | 186 | 476 | 161 |
| 6. | Nalgonda | 59 | 1176 | 37 | 203 | 595 | 257 |
| 7. | Nizamabad | 36 | 718 | 28 | 100 | 298 | 125 |
| 8. | Ranga Reddy | 33 | 688 | 29 | 139 | 283 | 117 |
| 9. | Warangal | 50 | 962 | 39 | 238 | 953 | 304 |
| | **Total** | **438** | **8685** | **327** | **1538** | **5040** | **1757** |

(c) The proposals are under examination of Government.

*214-Q.- Sarvasri Jeevan Reddy Thatiparthi, D.S. Redya Naik, Smt. Konda Surekha, Sri Shakil, Smt. Gongidi Sunitha, Smt. Ajmeera Rekha, Smt. Bodiga Shobha and Smt. Kova Laxmi:- Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that mass marriages are taken into consideration for providing financial assistance in respect of marriages of poor muslims;

(b) whether it has been brought to the notice of the Government that poor muslim families are facing financial problems for their individual marriages;

(c) if so, whether there are any proposals to provide financial assistance to the poor muslim families on par with the individual dalit and adarsh marriages; and

(d) if so, the details thereof?

Chief Minister (Sri K. Chandrashekar Rao):- (a) Yes Sir.

(b) Yes, Sir.

(c) Yes Sir, providing financial assistance to the poor Muslim families on par with the individual dalit and adarsh marriages.

(d) Yes, Sir. Government has issued orders to help poor unmarried Minorities girls in Telangana State with an amount of Rs.51,000/- under "Shaadi Mubaarak Scheme" with effecdt from 2-10-2014 onwards as per G.O.Ms.No.4, Minorities Welfare Department, dt. 25-09-2014 and amended vide G.O.Ms.No.6, Minorities Welfare Department, dt. 27-10-2014.

*225-Q.- Sarvasri Sunnam Rajaiah, Ramreddy Venkat Reddy and Payam Venkateswarulu:- Will the Minister for Major and Medium Irrigation be pleased to state:

(a) whether construction works of Rajiv Sagar and Indira Sagar Dummugudem projects are in progress on river Godavari in Khammam District;

(b) if so, the stage at which those projects stands at present; and

(c) the time by which they will be completed?

Minister for Irrigation (Sri T. Harish Rao):- (a) Yes Sir.

(b) 1. Rajiv Dummugudem Lift Irrigation Scheme: All the Seven (7) Packages of the scheme costing to Rs. 1247.57 crores were grounded, and the work is in progress (51.98%).

2. Indira Sagar Rudramakota Lift Irrigation Scheme: All the Seven (7) Packages costing to Rs. 1145.36 crores of this Scheme were grounded and work is in progress (62.97%)

Due to State bifurcation, the work of the ISRLIS Project is becoming an interstate Project. A M.O.U. between the Government of Andhra Pradesh and Government of Telangana State is very much essential for continuation of the project. In this regard, correspondence between the two Governments is under process.

(c) 1. Rajiv Dummugudem Lift Irrigation Scheme: Proposed to be completed by 2016-17.

2. Indira Sagar Rudramakota Lift Irrigation Scheme: proposed to be completed by 2016-17.

*460-Q.- Sarvasri Jupally Krishna Rao, Anjaiah Yelganamoni, Guvvala Balaraju, Koosukuntla Prabhakar Reddy and Gadari Kishore Kumar:- Will the Minister for Irrigation be pleased to state:

(a) whether it has come to the notice of the Government that the Andhra Pradesh Government has requested the Krishna River Management Board (KRMB) to stop Telangana from drawing waters from Srisailam Dam for Hyder Power Generation;

(b) if so, the details thereof; and

(c) the steps being taken by the Government in this regard?

Minister for Irrigation (Sri T. Harish Rao):- (a) Yes Sir.

(b) The Krishna River Management Board in their letter Dated 31-10-2014 have directed that utilization of water from Srisailam Project for power generation may not exceed 3.00 TMC upto 2-11-2014.

(c) Government has taken all steps to ensure that there is no restriction for drawing water from Srisailam Projects for Power generation by the Government of Telangana.

*383-Q.- Sarvasri Akbaruddin Owaisi, Mumtaz Ahmed Khan, Mohd. Moazam Khan, Jaffar Hussain, Syed Ahmed Pasha Quadri, Ahmed Bin Abudullah Balala and Kausar Moinuddin:- Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that Government is contemplating to implement three language formula with Urdu as Second Official Language in Telangana State;

(b) whether it is also a fact that Government is contemplating to set up Second Official Language Commission for and three language Formula Monitoring Body; and

(c) the districts-wise details of the Staff for implementation of Urdu as second official language and the steps taken for the appointment of Urdu Typists and Translators to attend the said work?

Chief Minister (Sri K. Chandrashaker Rao):- (a) Yes Sir.

(b) No Sir.

(c) In 9 Districts in Telangana State viz., Hyderabad, Nizamabad, Ranga Reddy, Medak, Adilabad, Mahaboobnagar, Warangal, Karimanagar and Nalgonda Urdu has been declared as Second Official Language and it is being implemented. Furlther orders were issued vide G.O.Ms.No. 545, GA (OL) Dept., dt. 21-12-1999 and G.O.Ms.No. 835 GA (OL), Dept., dt. 07-11-2007 authorizing District Collectors to convert one post of Typist as Urdu Typist and one post of Senior Assistant as Junior Trnaslator, following the recruitment rules.

MR. SPEAKER: The Question Hour is over. The remaining questions are deemed to have been answered.

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి

1. వాయిదా ప్రతిపాదన ఇచ్చిన వారు డా.కె. లక్ష్మణ్ గారు - రాష్ట్రంలో మూతపడ్డ పరిశ్రమల పునరుద్ధరణ అంశం పై చర్చించుట గూర్చి ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

2. వాయిదా ప్రతిపాదన ఇచ్చిన వారు శ్రీ తాటి వెంకటేశ్వర్లు గారు, శ్రీ పాయం వెంకటేశ్వర్లు గారు - అంగన్‌వాడీ టీచర్లు మరియు వర్కర్ల వేతనాల సమస్యలను చర్చించుటకు ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడమైనది.

3. వాయిదా ప్రతిపాదన ఇచ్చిన వారు శ్రీ ఆర్. రవీందర్ కుమార్ గారు - 2008 మరియు 2012 లో నిర్వహించిన డిఎస్‌సికి ఎంపికైన అభ్యర్థులందరికీ వెంటనే నియామకాలు జరపాలని ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

4. వాయిదా ప్రతిపాదన ఇచ్చిన వారు శ్రీ సున్నం రాజయ్య గారు - రాష్ట్రంలో 40 వేల మంది మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి: అధ్యక్షా, ఒక ప్రశ్నకు ఇంత మందికి అవకాశం ఇచ్చి ఇంత సమయాన్ని వెచ్చించి మిగిలిన క్వశ్చన్స్‌ను పోస్ట్‌పోన్ చేసుకుంటూ పోతే ఎట్లా?

మిస్టర్ స్పీకర్: సభ్యులు సహకరిస్తే సభను ఎక్కువ అంశాలను చర్చించడానికి అవకాశం ఉంటుంది.

డా.కె. లక్ష్మణ్: అధ్యక్షా, మొన్న జానారెడ్డి గారు ఒక సూచన చేశారు. మొన్న ఒక పార్టీకి చెందిన శాసనసభ్యులను వారం రోజుల పాటు సస్పెండ్ చేయడం జరిగింది. ఒక రోజు కాదు, రెండు రోజులు కాదు, మూడు రోజులు కాదు. ఒక పార్టీకి సంబంధించిన సభ్యులు లేకుండా హౌస్‌ను కొనసాగిస్తుంటే తప్పుడు సంకేతాలు వెళ్తాయి. నిజామాబాద్ ఎం.పి గారు నిన్న విదేశాల నుండి వచ్చిన తరువాత ఆ వివాదాస్పద వ్యాఖ్యలపై సభ్యుని విజ్ఞతకు వదిలేస్తున్నానని చెప్పారు. ప్రభుత్వం గొప్ప మనసుతో సస్పెన్షన్‌ను ఎత్తివేసి, సభ్యులను సభకు అనుమతించాలని కోరుతున్నాను.

(ట్రెజరీ బెంచ్‌ల నుండి అంతరాయం)

బుల్‌డోజ్ చేయడం ఏమిటి? సభ్యులు హుందాగా ఉండాలి. మేము సభ్యుల రైట్ గురించి మాట్లాడుతున్నాము.

శ్రీ నాయిని నర్సింహా రెడ్డి (హోం శాఖ మంత్రి): అధ్యక్షా, భారతీయ జనతా పార్టీకి సంబంధించి లక్ష్మణ్ గారు ఇప్పుడే సస్పెన్షన్ గురించి మాట్లాడారు. సస్పెండ్ అయిన తరువాత కూడా సభ్యుడు పశ్చాత్తాపం పడకుండా బయట విపరీతమైన కామెంట్స్ చేస్తున్నారు. విపరీతంగా మాట్లాడుతున్నారు. ఈ మధ్యన మహారాష్ట్రలో గవర్నర్ గారిపై అటాక్ చేశారని రెండు సంవత్సరాలు సస్పెండ్ చేశారు. అదేంటి మరి? మీ ప్రభుత్వం ఎందుకు చేసింది? మీ ప్రభుత్వం రెండు సంవత్సరాలు సస్పెండ్ చేయవచ్చు. మేము, వారం రోజులు ఆ సభ్యుడిని పశ్చాత్తాప పడమంటే ఆ సభ్యుడు ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తున్నాడు.

శ్రీ టి. హరీష్‌రావు: అధ్యక్షా, మొన్న మీరు గౌరవసభ్యుడికి నాలుగు సార్లు అవకాశం ఇచ్చారు. రెండు, మూడు సార్లు వారు లేచి మాట్లాడుతుంటే, ఆ పదాలను ఉపసంహరించుకుంటారని, క్షమాపణ చెబుతారని అనుకున్నాం. ఆ ప్రయత్నం చేయకుండా తిరిగి ప్రత్యారోపణలు మరియు ఇతర అంశాలపై మాట్లాడానికి ప్రయత్నం చేశారు. మూడు, నాలుగు సార్లు మీరు పిలిచినప్పటికీ ఆ సభ్యుడు అవకాశాన్ని వినియోగించుకోకపోవడంతో రవీందర్ రెడ్డి గారికి అవకాశం ఇచ్చారు. ఆ విధంగా సభను ముందుకు నడిపించేందుకు ప్రయత్నం చేశారు. ఒకవైపు రాష్ట్రంలో కరెంట్ సరిపోక, రైతులు అల్లాడుతుంటే లేనటువంటి పత్రాలను ఉన్నట్లుగా చూపించి, తెలంగాణా రాష్ట్రం ఎక్కువ కరెంట్ వాడుతోందని, రాష్ట్రం ద్రోహం తలపెట్టే విధంగా ఉందని గౌరవసభ్యుడు మాట్లాడడం జరిగింది. ముఖ్యమంత్రి గారు వెంటనే లేచి ఆ పత్రాలను మీకు అందించమన్నారు. మేము పరిశీలిస్తామని చెప్పి ముఖ్యమంత్రి గారు అన్నారు. ఇప్పటివరకూ ఆ పత్రాలను మీకు సమర్పించలేదు. ఇంకొక గౌరవసభ్యునిపై ఎంత ఘోరంగా మాట్లాడారో కూడా మనం చూశాం. గౌరవ ఎం.పి గారు రెండు చోట్ల పేరు నమోదు చేసుకున్నటువంటి విషయంపై ఏ విధంగా మాట్లాడారో మనం చూసాం. ఒక అంశం కాదు. మూడు అంశాలు అధ్యక్షా. క్షమాపణ చెప్పి ఉంటే ఇష్యూ అసలు ఉండదు. తెలుగుదేశం పార్టీ సభ్యులను సస్పెండ్ చేస్తే ఇదవుతున్నారు. తెలంగాణా కోసం మేము ఇదే సభలో అడిగితే, పద్నాలుగు సంవత్సరాల పాటూ ఈ సభలో ప్రతి సెషన్‌లో మమ్మల్ని సస్పెండ్ చేస్తూనే ఉన్నారు. మేము సస్పెండ్ కాని సెషన్ లేదు. ప్రతిరోజూ మమ్మల్ని సస్పెండ్ చేసేవారు. బైండోవర్లు, అరెస్టులు, నిర్బంధాలు చేశారు. మేము ఆ రకంగా చేయదలచుకోలేదు. ఈ ప్రజాస్వామ్యాన్ని, సభా విలువలను

గౌరవించాలి. సభసజావుగా జరగాలి, సభలో అందరూ చర్చించాలని ప్రభుత్వం కోరుకుంటుంది. గత ఎనిమిది సంవత్సరాల రికార్డ్ తియ్యండి. ఎప్పుడైనా ఏ బడ్జెట్ సమావేశాలలోనైనా ఇన్ని గంటల సేపు బడ్జెట్‌పై చర్చ జరిగిందా? 294 ఎంఎల్‌ఏలు ఉన్నప్పుడు ఎన్ని గంటలు మాట్లాడారు? 119 ఎంఎల్‌ఏలు ఉన్నప్పుడు ఎన్ని గంటలు మాట్లాడారో చూడండి. సభలో అర్థవంతమైన చర్చ జరపడానికి ప్రభుత్వం కమిట్‌మెంట్‌తో ఉందని ఒకసారి రికార్డ్ పరిశీలిస్తే అర్థం అవుతుంది.

**11.15 ఉ.** సంబంధిత సభ్యుడికి మాట్లాడే అవకాశమిచ్చినప్పటికీ వారికిచ్చిన అవకాశాన్ని వినియోగించుకోలేదు. ఇది రాష్ట్ర ద్రోహానికి సంబంధించినది. రాష్ట్ర రైతాంగం వ్యవసాయానికి విద్యుత్తు సరఫరా అందక అల్లాడుతుంటే మనందరం కలిసి ఒక్కతాటి మీద ఉండి మన రాష్ట్రానికి రావలసిన న్యాయమైన విద్యుత్తు వాటా ఇవ్వాల్సిందేనని మాట్లాడవలసిన సందర్భంలో మాట్లాడకుండా ఈ రకంగా వ్యవహరించడం మంచి పద్ధతి కాదు. మనం దానిని సమర్థించొద్దు. మనకు రాష్ట్ర ప్రయోజనాలు మరియు రైతుల ప్రయోజనాలు ముఖ్యం. మన రాష్ట్రం కంటే మన ప్రజల కంటే మించిన అంశం ఇంకొకటి లేదు. మన ప్రజలకే అన్యాయం జరుగుతుంటే రాష్ట్రద్రోహానికి తలపడే సభ్యుడి పట్ల మనకు గౌరవం ఉండాల్సిన అవసరం లేదు.

(శ్రీ చింత రాంచంద్రా రెడ్డి నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్: రాంచంద్రా రెడ్డి గారూ దయచేసి కూర్చోండి.

శ్రీ టి. హరీశ్‌రావు: రాష్ట్రద్రోహం మనకు మంచిదా? మనకు రాని కరెంటును వచ్చినట్లుగా సభను, రాష్ట్ర ప్రజలను పక్కదోవ పట్టించడాన్ని సమర్థిద్దామా? ఒక గౌరవ సభ్యుడి పట్ల సభ్య సమాజం తలదించుకునే విధంగా మాట్లాడిన భాషను మనం సమర్థిద్దామా? నిన్న ఇద్దరు తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు వచ్చి సభలో కూర్చుంటే వారిపట్ల మనం ఎటువంటి అభ్యంతరం చెప్పలేదు. వారు మాట్లాడతామంటే మైక్ ఇచ్చాం. ఈరోజు కూడా వారిద్దరిని సభకు రమ్మనండి, మాకెలాంటి అభ్యంతరం లేదు. మొట్టమొదలు తమరు సస్పెన్షన్‌ను ప్రతిపాదించినప్పుడు కూడా గౌరవ సభ్యులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, రేవంత్‌రెడ్డి గార్ల పేర్లను ప్రతిపాదించలేదు. ఎప్పుడైతే వారిద్దరు కూడా పోడియం దగ్గరికొచ్చి పదే పదే సభను అడ్డుకునే ప్రయత్నం చేశారో అప్పుడు వారిద్దరి పేర్లను కూడా ప్రతిపాదించడం జరిగింది. సభను గౌరవించి, సభా సంప్రదాయాలను పాటించే వారిని ఎప్పుడూ మా ప్రభుత్వం వ్యతిరేకించలేదు.

బడ్జెట్ మీద 15 గంటల 17 నిమిషాల చర్చ జరిగింది. నేను గత రికార్డులను పరిశీలిస్తే 2004 నుంచి 2014 వరకు గత పది సంవత్సరాలలో ఎప్పుడైనా బడ్జెట్ మీద 15 గంటల 17 నిమిషాలు సభ సమావేశమైనదా అని అడుగుతున్నాను? ఈ సభలో 294 మంది శాసనసభ్యులు ఉన్నప్పుడు జరగని చర్చ 119 మంది శాసనసభ్యులున్నప్పుడు 15 గంటల 17 నిమిషాలు బడ్జెట్ మీద మాట్లాడారు. టి.ఆర్.ఎస్ పార్టీ 3 గంటల 40 నిమిషాలు, కాంగ్రెస్ పార్టీ 2 గంటల 17 నిమిషాలు, తెలుగుదేశం పార్టీ 10 నిమిషాలు, ఎం.ఐ.ఎం పార్టీ 1 గంట 65 నిమిషాలు, భారతీయ జనతా పార్టీ 1 గంట 27 నిమిషాలు, వై.ఎస్.ఆర్.సి.పి 20 నిమిషాలు, సి.పి.ఐ 21 నిమిషాలు, సి.పి.ఐ.ఎం సభ్యులు 22 నిమిషాలు మాట్లాడారు. ఇవన్నీ నేను ఎందుకు చెబుతున్నానంటే సభ నిర్వహించుకోవడంలో మాకు నిజాయితీ ఉన్నది. సభా సంప్రదాయాలని గౌరవించాలని మేం కోరుకుంటున్నాం. సభలో ప్రతి ఒక్క సభ్యుడు మాట్లాడాలని కోరుకుంటున్నాం. ఇప్పటికైనా మా బీ.జే.పి సభ్యులు బాధ్యత తీసుకొని వారిచేత (సస్పెండ్ అయిన తెలుగుదేశం పార్టీ సభ్యులు) మీరు క్షమాపణ చెప్పిస్తామంటే ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరం లేదు. పెద్దలు లక్ష్మణ్ గారు గౌరవ సభ్యులచేత రాష్ట్ర ద్రోహానికి పాల్పడినందుకు, సభను తప్పుదోవ పట్టించినందుకు క్షమాపణ చెప్పించే బాధ్యతను తీసుకుంటే సస్పెన్షన్‌ను ఎత్తివేయడానికి ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరం లేదు.

శ్రీ జి. కిషన్ రెడ్డి (అంబర్‌పేట): అధ్యక్షా, తెలుగుదేశం పార్టీకి చెందిన కొందరు శాసనసభ్యులను సస్పెండ్ చేసి మూడు రోజులు గడిచింది కాబట్టి ఒకసారి పరిశీలన చేసి మళ్లీ వారిని సభకు పిలిపిస్తే హుందాగా ఉంటుందని ఒకసూచనను చేస్తే శాసనసభా వ్యవహారాల మంత్రి గారు మొత్తం శాసనసభను తప్పుదోవ పట్టించే విధంగా బుల్డోజ్ చేస్తూ ఎవరెన్ని గంటలు మాట్లాడారు, వారు రాష్ట్రద్రోహానికి పాల్పడ్డారు అని చెప్పారు. నిజంగా సంబంధిత సభ్యుడు విద్యుత్ మీద మాట్లాడిన అంశం గురించి సస్పెండ్ చేస్తే నేను ఒప్పుకుంటాను, కాని దానిమీద సస్పెండ్ చేయలేదు. ఒక గౌరవ పార్లమెంటు సభ్యురాలి గురించి పత్రికలలో వచ్చిన అంశాన్ని తీసుకొచ్చి ప్రస్తావించారు. ఒక్క మాట కూడా కించపరుస్తూ అతను మాట్లాడలేదు. ప్రతిపక్షాల హక్కులను రక్షించాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వానిదే. ఈరోజు వేం అడిగిందేంటి? వారు చెబుతున్నదేంటి? మంత్రులు శాసనసభను మొత్తం బుల్డోజ్ చేస్తూ, అవకాశం దొరికితే మైకులు వదలకుండా మాట్లాడటం ఎంతవరకు సబబు? మొత్తం సభను పక్కదారి పట్టిస్తూ మంత్రులే

మాట్లాడుతుంటే ఎలా? ప్రతిపక్ష సభ్యులకు మాట్లాడే హక్కు ఉండదా? ...........

మిస్టర్ స్పీకర్: దయచేసి జీరో అవర్‌ను ప్రారంభించండి. ముందుగా వేముల ప్రశాంత్‌రెడ్డి గారూ మాట్లాడండి.

## జీరో అవర్

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి (బాల్కొండ): అధ్యక్షా, నా బాల్కొండ నియోజకవర్గం పూర్తిగా గ్రామీణ ప్రాంతం. అక్కడ 90% ప్రజలకు వ్యవసాయమే జీవనాధారం. నా నియోజకవర్గంలో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఉన్నది. ఈ ప్రాజెక్టు కింద కాకతీయుల కాలువ, వరద కాలువ అని రెండు కాలువలున్నాయి. ఈ రెండు కాలువల కోసం నా నియోజకవర్గంలో 22 కిలోమీటర్ల పొడవున తవ్వారు. ఈ కాలువలు తవ్వే క్రమంలో దాదాపు 18 గ్రామాలలోని 16 చెరువుల గుండా ఆ కాలువలు తవ్వడం వలన 16 చెరువులు మొత్తం ధ్వంసమయ్యాయి. ఇప్పుడు ఆ గ్రామాలలో చెరువులు లేకుండా పోయినందున అక్కడ భూగర్భ జలాలు అట్టడుగుకు చేరి బోర్లలో నీరు రావడం లేదు. వీరు కేవలం కాకతీయ చెరువు నుంచి వచ్చే నీటిని మాత్రమే వాడుకుంటారు. శ్రీరాం సాగర్‌లో 80 టి.ఎం.సిల నీటి సామర్థ్యం ఉన్నది కాబట్టి పద్దెనిమిది గ్రామాలలోని పదహారు చెరువులు పోగొట్టుకున్న రైతుల కోసం 5 టి.ఎం.సిల నీటిని కేటాయించాలని మీ ద్వారా ఇరిగేషన్ మంత్రివర్యులను అభ్యర్థిస్తున్నాను.

నా నియోజకవర్గంలో మొత్తం 88 గ్రామాలుంటే 48 గ్రామాలను "వాల్టా" చట్టం కింద డార్క్ ఏరియాగా ప్రకటించారు. ఆ 48 గ్రామాలలో బోర్లు వేసుకోవడానికి ప్రభుత్వం అనుమతినివ్వడం లేదు. ఒకవేళ అనధికారికంగా బోర్లు వేసుకున్నా కరెంటు కనెక్షన్ ఇవ్వడం లేదు. మా రైతులు బోర్ల మీదనే ఆధారపడి వ్యవసాయం చేసుకుంటారు. కాబట్టి వీలైనంత తొందరగా వాల్టా చట్టాన్ని ఒకసారి సమీక్షించి రైతులకు న్యాయం చేయడంతోబాటు మరొక్కసారి భూగర్భ జలాలను రీ-సర్వే చేయించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ టి. హరీశ్‌రావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రశాంత్ రెడ్డి గారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాము.

శ్రీమల్లు భట్టి విక్రమార్క (మైకు లేకుండా ) : అధ్యక్షా, ఒక నిమిషం మైకు ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్: శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారూ.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క(మధిర): అధ్యక్షా, గౌరవ శాసనసభావ్యవహారాల మంత్రి గారు చెప్పిన దానిని నేను అభినందిస్తున్నాను. చాలా సంవత్సరాల తరువాత బడ్జెట్‌పైన చాలా ఎలాబరేట్‌గా ఎక్కువ గంటలు చర్చ జరుపుకున్నాం. 2004 నుంచి 2014 వరకు ఏ బడ్జెట్ సమావేశాలలో కూడా ఇంత పెద్దఎత్తున చర్చ చేసుకోలేదు. మొదటిసారి ఈ ప్రభుత్వ బడ్జెట్‌పైన ఎక్కువ సమయం చర్చ చేపట్టిందని చెప్పారు. 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే టీ.ఆర్.ఎస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నది. ప్రతిసారి సమావేశాలు జరగకుండా అడ్డుకున్నది టీ.ఆర్.ఎస్ పార్టీ సభ్యులు. ఇప్పుడు మేం ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ సభ సజావుగా జరగాలని ప్రభుత్వానికి సహకరిస్తున్నాం. మీ మాదిరిగా సభ నడవకుండా అడ్డుకోవడం, కాగితాలు చింపి గవర్నర్ గారి మీద వేయకుండా, పోడియం వద్దకు వచ్చి అడ్డు పడకుండా హుందాగా ఈ సభ నడవాలని ఆశించి, ఆలోచించి ఈ సభకు సహకరించేది ప్రతిపక్షాలు. మీరు మమ్మల్ని అభినందించాల్సింది పోయి మీకు మీరే గొప్పలు చెప్పుకున్నారు.

ఈ నిండు సభను శాసనసభా వ్యవహారాల మంత్రి గారు తప్పుదోవ పట్టిస్తున్నారని నేను భావిస్తున్నాను. మీరు గౌరవ తెలుగుదేశం పార్టీ సభ్యులను సస్పెండ్ చేసింది కేవలం వారు గౌరవ పార్లమెంటు సభ్యురాలి మీద చేసిన వ్యాఖ్యల గురించి అని మేమంతా భావించాం. అది కాకుండా వారిని సస్పెండ్ చేయడానికి కారణం సంబంధిత సభ్యుడు రాష్ట్ర ప్రయోజనాలను తప్పుదోవ పట్టించే విధంగా మాట్లాడినందుకు సస్పెండ్ చేశాం, వారు క్షమాపణ చెప్పాలని చెప్పారు. అసలు సంబంధిత సభ్యుడిని సస్పెండ్ చేసింది గౌరవ పార్లమెంటు సభ్యురాలి మీద చేసిన ఆరోపణల గురించా లేదంటే ఈ రాష్ట్ర ప్రయోజనాలకు భిన్నంగా, వ్యతిరేకంగా మాట్లాడినందుకు సస్పెండ్ చేశారా? మేమంతా భావించేది మాత్రం గౌరవ పార్లమెంటు సభ్యురాలి మీద చేసిన ఆరోపణల గురించి మీరు వారిని క్షమాపణ చెప్పమని అడిగిన సందర్భంలో వారు క్షమాపణ చెప్పలేదు కాబట్టే సస్పెండ్ చేశారని భావిస్తున్నాం. అంతే కాని రాష్ట్ర ప్రయోజనాలకు సభ్యుడు వ్యతిరేకంగా మాట్లాడారు కాబట్టి సస్పెండ్ చేశాం, ఈరోజు విత్‌డ్రా చేసుకోమంటే ప్రతిపక్ష సభ్యులు రాష్ట్ర ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఉన్నట్లు, ఈ ప్రభుత్వమొక్కటే రాష్ట్రప్రయోజనాల కోసం పాటుపడుతున్నట్లుగా అభిప్రాయం కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. ఇది సరైన పద్ధతి కాదని మీ దృష్టికి తీసుకొస్తున్నాను.

శ్రీ టి. హరీశ్‌రావు: అధ్యక్షా, సభ జరపాలనే నిజాయితీ, చిత్తశుద్ధి ప్రతిపక్ష సభ్యులకు ఉంటే సభ జరుపుకోవడానికి

అవకాశముంటుంది. మా ప్రభుత్వానికి ఆ చిత్తశుద్ధి ఉన్నది కనుక మొదటి రోజు తెలుగుదేశం పార్టీ గజ్వేల్‌లో ఒక కార్యక్రమం పెట్టుకొని ఎలాగైనా సభను అడ్డుకోవాలి, సభ వాయిదా వేసుకొని పోవాలి అనే ఒక అజెండాతో వచ్చారు. గతంలో ఎవరైనా సభ్యుడు పోడియంలోకి రాగానే హౌస్ ఈజ్ అడ్జర్న్డ్ ఫర్ టుమారో అని వాయిదా వేయడం జరిగేది. కానీ మా ప్రభుత్వం సభను సజావుగా నడపాలనుకున్నది కాబట్టి తెలుగుదేశం పార్టీ సభ్యులను సస్పెండ్ చేసి మిగతా సభ్యులతో చర్చ కొనసాగించింది. గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడేటప్పుడు చాలా స్పష్టంగా చెప్పిందేమిటంటే విద్యుత్తు విషయంలో సదరన్ లోడ్ డిస్పాచ్ సెంటర్ పేపర్లను గౌరవ తెలుగుదేశం పార్టీ సభ్యుడు చూపించాలని డైరెక్టుగా గౌరవ సభాపతి గారు ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకొచ్చారు. సహచర సభ్యుడి పట్ల వారు ఎటువంటి పదజాలాన్ని ఉపయోగించారనే విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారే స్వయంగా సభకు తెలియజేశారు.

**11.30 ఉ.** శ్రీ పి. అజయ్ కుమార్ (ఖమ్మం): అధ్యక్షా, ఇది చాలా ఇంపార్టెంట్ సబ్జెక్టు. రెవిన్యూ మినిస్టరుగారు ఇక్కడ వుండడం చాలా సంతోషం. ఖమ్మం నియోజకవర్గంలో పేదలకు ఇళ్లు ఇచ్చే ప్రక్రియలో 2009 లో ఇందిరమ్మ పేరుతో పథకాలు చేశారు. అందులో మూడు వేలు ఇళ్లను ఐడెంటిఫై చేసి బెనిఫిషరీస్‌కు పట్టాలు ఇచ్చారు. రఘునాథపల్లి గ్రామం దగ్గర దాదాపు మూడు వేల ఇళ్లలో మనిషికి ఒకరికి 70 గజాలు స్థలాన్ని కేటాయిస్తూ, పట్టాలు ఇచ్చారు. ఇచ్చిన తరువాత భూమిని, అధికారుల తప్పిదం వల్ల వారికి ఇవ్వలేదు. దయచేసి, మంత్రిగారు కేర్‌ఫుల్‌గా వినాలి. మా నియోజకవర్గానికి సంబంధిచిన సమస్య ఇది. పట్టాలు ఇచ్చిన తరువాత ఇదే భూమిని ప్రభుత్వ అధికారులు తప్పిదము వల్ల రాజీవ్ స్వగృహ పథకానికి ఇదే భూమిని కేటాయించారు. మూడు సంవత్సరాల నుంచి వివాదంలో వుంది. గత సార్వత్రిక ఎన్నికల ముందు రాజీవ్ స్వగృహ వారికి ప్రభుత్వం డబ్బు తీసుకున్నారో దానికి పే చేసి రెవిన్యూ డిపార్టుమెంటుకు హాండ్ ఓవర్ చేశారు. పట్టాలు ఇచ్చిన వారికి గత ఆరు సంవత్సరాలుగా అనేకసార్లు పట్టాలు పట్టుకుని కలక్టరు ముందు ధర్నాలు చేశారు. పట్టాలు చిరిగిపోయే పరిస్థితి వచ్చింది. దానికి సంబంధించి ప్రభుత్వం ఆ భూమిని పూర్తిగా సర్వే చేసి శుభ్రం చేసి, పేదలకు అప్పచెప్పాలి. ఎన్నికల ముందు మొదలు పెట్టారు. ఎన్నికల కోడు వచ్చిందని ఆపారు. ఇళ్లు ఐడెంటిఫై అయ్యాయి . పట్టాలు ఉన్నాయి. భూమి సిద్ధంగా వుంది . భూమి చదును చేసి ఇవ్వండి? జిల్లా అధికారులు చదును చేయడానికి 15 లక్షలు రూపాయలు లేవని అంటున్నారు. అనేకమార్లు రిప్రజెంట్ చేశాను. స్పందించలేదు. ఇదే లే అవుట్‌ను చేసేటప్పుడు మళ్లీ బెనిఫిషరీస్‌కు మూడు వేల మందికి రిసర్వే చేసి 26 వేల మందిని గుర్తించారు. వారికి రిజిష్టరు చేసి, పట్టాలు ఇచ్చారు. ఆ పట్టాలు చిరిగిపోతున్నాయి. భూమిని మాత్రం పొసెషన్ ఇవ్వడం లేదు . సేమ్ ఇష్యూలో పేదలకు ముఖ్యమంత్రిగారు చెప్పారు. సంతోషం. పేదలు గుడిసెలు వేసుకున్నారు . అక్కడే పట్టాలు ఇస్తామన్నారు. ఖమ్మంలో ఎన్ఎస్‌పి కెనాల్ దగ్గర పేదలు 2000 మంది 10 ఏళ్ల నుంచి వున్నారు. కాబట్టి, వారికి అవకాశం ఇవ్వండి. ఆ పేదలకు సంబంధించిన గుడిసెలను నిర్దాక్షిణ్యంగా కూలగొట్టారు . రెవిన్యూ మినిష్టరుగారు వినాలి . ఎన్ఎస్‌పి కెనాల్ మీద 13 వందల పేదల గుడిసెలు తొలగించారు . కలక్టరుగారు వారికి మోడల్ కాలని కడతారని తొలగించడం జరిగిందని చెప్పారు . ఇందిరమ్మ ఇళ్ల పథకంలో 70 నుంచి 120గజాలు , రెండు బెడ్‌రూంలు, కట్టిస్తామని అన్నారు . భూమి వుంది . కాబట్టి, వారికి పొసెషన్ ఇవ్వాలని కోరుచున్నాను .

శ్రీ మహమ్మద్ మహమూద్ అలి :- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు తప్పకుండా, ఇస్తామని చెప్పారు . అక్కడ 100 పర్సెంటు ప్రాబ్లమ్ వుంది . నేను నోటు చేసుకున్నాను .

శ్రీ వి . శ్రీనివాస్ గౌడ్ (మహబూబ్‌నగర్):- అధ్యక్షా, మహబూబ్‌నగర్ పట్టణంలో కొన్ని ప్రాంతాలలో 12 రోజుల నుంచి మంచి నీరు రావడం లేదు . ఇంకా కొన్ని ప్రాంతాలలో 17 రోజులు అయింది నీరు రాక. మహబూబ్‌నగర్ లో 10 వార్డులు ఉన్నాయి. వాటిలో కనీసం మంచి నీరు కూడా లేదు. మహబూబ్‌నగర్‌లో నదులు, నీళ్లు లేవా అంటె, రెండు నదులు వున్నాయి. మహబూబ్ నగర్ నుంచి మద్రాసుకు పోతున్నాయి. పోతిరెడ్డిపాడు ద్వారా అనేక రిజర్వాయర్లు నింపుకొంటున్నారు . మహబూబ్‌నగర్ పట్టణానికి, రెండు పైపులైన్లు వేశారు . కోయల సాగర్‌కు పోయి చూశాము . రెండింటికి పోయి చూశాము . 32 ప్రాంతాలలో లీక్ అవుతోంది. నాసిరకం పైపులు వేశారు . అందువలన నీరు రావడంలేదు . తాగు నీరు లేదు .మేము ఏమి పాపం చేశాము? అధ్యక్షా . సాగు నీరు ఎట్లా ఇస్తారు . పరిస్థితి ఇట్లా వుంది . తక్షణమే ఇవ్వాలి. మన ప్రభుత్వం ఏర్పడి, 4,5 నెలలు అయింది. తొందరగా చేయాలి. శాశ్వతంగా మంచినీరు అందించాలని మీ ద్వారా విజ్ఞప్తిచేస్తున్నాను. మహబూబ్‌నగర్‌లో మణ్యం కొండ వుంది. తిరుపతిలాగా వుంటుంది. చాలా మంది పోతుంటారు. మొక్కులు చెల్లించుకుంటారు. అది మా జిల్లాలో వుంది. ప్రభుత్వం నుంచి రాబోయే రోజులలో యాదగిరిగుట్టను అభివృద్ధి చేసినట్లు

చేస్తారా? మణ్యం కొండను అభివృద్ధి చేయాలి. పట్టణంలో రోడ్లు సరిగా లేవు. రోడ్లు ఇరుకుగా వున్నాయి. తొందరగా బైపాసు రోడ్డు ఎర్పాటుచేయాలి. మహబూబ్‌నగర్‌ను అభివృద్ధి చేయాలి.

శ్రీ టి. హరీష్‌రావు:- గౌరవసభ్యులు, శ్రీనివాస్ గౌడుగారు చెప్పిన విషయాన్ని నోటు చేసుకున్నాను. సమాధానం పంపిస్తాను.

جناب ممتاز احمد خان (Sri Mumtaz Ahmed Khan):- جناب اسپیکر صاحب! آپ کے ذریعہ Municipal Administration Minister جس کا پورٹ فولیو سی ایم صاحب کے پاس ہے، میں کہنا چاہتا ہوں کہ واٹر ورکس ڈپارٹمنٹ میں پچھلے پندرہ دن سے ہم سارے ایم ایل ایز ایم ڈی سے ملنے کی کوشش کر رہے ہیں، لیکن کوئی contact نہیں ہو رہا ہے۔ ان کو تین چار ڈپارٹمنٹس کا additional charge دیا گیا ہے۔ واٹر ورکس کے بہت سارے چھوٹے چھوٹے کام ہیں، لیکن sanction نہیں ہو رہا ہے۔ نیچے کے آفسرس میں اتنا ڈر ہے کہ جی ایم اور ڈی جی ایم وغیرہ بھی واٹر ورکس ایم ڈی سے ملنے کے لئے گھبرا رہے ہیں، جس کی وجہ سے میرے یاقوت پورہ حلقہ میں اور شہر کے سارے ایم ایل ایز کے حلقوں میں لاکھوں روپے کے چھوٹے چھوٹے کام pending ہیں۔ میں آپ کے ذریعہ یہ کہنا چاہتا ہوں کہ آپ واٹر ورکس ایم ڈی کو پابند کریں کہ وہ واٹر ورکس ڈپارٹمنٹ میں بیٹھ کر ہمارے جو چھوٹے چھوٹے proposals ہیں، ان کو sanction دیں۔ حکومت وعدہ کر رہی ہے کہ وہ ہر گھر پانی دے گی، لیکن شہری علاقوں میں جو پرانی آبادیاں ہیں، جو slum areas ہیں جہاں پر آئے دن pollution کے problems ہیں، کوئی کام attend نہیں کئے جا رہے ہیں۔ میری آپ سے گزارش ہے کہ آپ واٹر ورکس ایم ڈی کو پابند کریں کہ وہ اپنے آفس میں بیٹھ کر واٹر ورکس کے جو کام ہیں، ان کو pursue کریں۔

جناب ٹی ہریش راؤ (Sri T.Harish Rao):- جناب ممتاز احمد خان صاحب جانتے ہیں کہ مرکزی حکومت سے ان آفسرس کا division نہ ہونے کی وجہ سے ہم کو دیر ہو رہی ہے، کیونکہ ایک ایک آفسر کو چار چار ڈپارٹمنٹس دیکھنا پڑ رہا ہے۔ دیکھئے ابھی آپ نے جیسا کہا کہ جگدیش صاحب جو ایم ڈی ہیں، Education Department دیکھ رہے ہیں، Transport Department دیکھ رہے ہیں اور واٹر ورکس بھی دیکھ رہے ہیں۔ آپ نے جو بات کی وہ صحیح ہے۔ وہ بہت اہم مسئلہ ہے، میں ضرور آج ہی واٹر ورکس ایم ڈی صاحب کو بول کر حکومت کی طرف سے ہدایات دوں گا، وہ آ کر آپ سے بات کریں گے، discuss کریں گے، جو بھی آپ کے مسائل ہیں بجلد سے جلد ان کو resolve کریں گے۔

శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్ :- అధ్యక్షా, ఉప్పల్‌లో, భాగ్యాత్‌కు సంబంధించిన రైతుల భూములను గతంలో ప్రైవేటు, పబ్లిక్ పార్టిసిపేషన్ కింద hmda సేకరించడం జరిగింది . ఆరకంగా సేకరించిన భూములు ఇప్పటివరకు, 6,7 సంవత్సరాలు గడిచాయి. వారితో ఒప్పందం కుదుర్చుకుని ఆ భూములు డెవలప్ చేసి ప్రతి రైతుకు అందిస్తామని చెప్పారు . ఈ ఒప్పందం ప్రకారం 18 నెలల్లో ఇస్తామని చెప్పారు . 18 నెలలు పోయి ఆరు సంవత్సరాలు దాటి పోతున్నది . ఉప్పల్ బాగ్యాత్ కు సంబంధించి వేలాది రైతులు కు సంబధించిన భూములను hmda తీసుకుని డెవలప్ చేసి ఇస్తామని చెప్పినా కూడా ఇంకా జరగలేదు . మీ ద్వారా రెవెన్యూ మంత్రిగారికి, తెలియచేస్తున్నాను . తొందరగా ఇవ్వాలని కోరుకుంటున్నాను . రామంతపూర్ బాగ్యాత్‌కు సంబంధించిన రైతులకు సంబంధించింది సోనియాగాంధినగర్, గాంధి నగర్, బాలకృష్ణ నగర్, సత్యనగర్ ఎరియాలు ఉన్నాయి. ఈ లాండ్సు అన్ని hmda డినోటిఫై చేస్తే బాగా వుంటుంది . సమాధానం చెప్పాలని కోరుతున్నాము .

శ్రీ టి . హరీష్‌రావు:- గౌరవసభ్యులు చెప్పింది నోటు చేసుకున్నాను .

శ్రీ సి. వంశీ చంద్ రెడ్డి (కల్వకుర్తి):- అధ్యక్షా, కల్వకుర్తి నియోజకవర్గం తాగు, సాగునీటికి సంబంధించిన తీవ్రమైన సమస్య వుంది . తాగునీటి కోసం గత ప్రభుత్వం 100 కోట్లుతో మూడు మండలలో నీరు అందించే కార్యక్రమానికి నిధులు కేటాయించి, శంకుస్థాపన చేయడం జరిగింది. కానీ ఎన్నికలు రావడంతో, టెండర్లు పిలువలేదు . పిలిచే దశలో వున్నా దాంట్లో, ఆలస్యం జరుగుతున్నది గౌరవ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. దయచేసి టెండర్ల ప్రక్రియ ముగించి మా నియోజకవర్గానికి తాగు నీరు అందించాలి . కెరలై లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా సాగునీటిని, నా నియోజకవర్గంలో అందించాలి . ఈ సంవత్సరం అయినా అందించండి .కెరలై ప్రాజెక్టు పనులు పూర్తి చేసి బడ్జెట్‌లో 12౦ కోట్లు కేటాయించడం జరిగింది . దానిని పూర్తి చేసి, కల్వకుర్తి నియోజకవర్గానికి తాగునీరు, సాగునీరు కూడా అందించాలని ప్రభుత్వాన్ని కోరుచున్నాను .

శ్రీ టి. హరీష్‌రావు:- గౌరవసభ్యులు చెప్పిన దానిని నోటు చేసుకున్నాను .

11.45 ఉ. శ్రీ ఎస్.రామలింగా రెడ్డి (దుబ్బాక): అధ్యక్షా, ఈ రోజు తెలంగాణమొత్తం మీద ఉన్న సమస్యలలో ప్రధాన సమస్య ఏమంటే. ఊర కుక్కలు ఊర్లమీద పడి ప్రజలను తీవ్రంగా దాడి చేస్తున్నాయి. మొన్న చేగుంట్ల, పెద్ద ఉండవల్లి, కాసర గ్రామాల్లో 25నుంచి30 మందిపై దాడి చేశాయి. వారు ఇబ్బందులకు గురువుతున్నారు, వారి పరిస్థితి సీరియస్‌గా ఉన్నది. అదేవిధముగా గ్రామాలలో ప్రజలమీదే కాకుండా గొర్రెల మందుల మీద దాడి చేస్తూ, వందలాది గొర్రెలను చంపేస్తున్నాయి, వారు కూడా అనేక ఇబ్బందులకు గురువుతున్నారు. వీటిని కంట్రోల్‌చేసే వ్యవస్థ మాత్రం లేదు. గ్రామ పంచాయతీ అధికారులను, మున్సిపల్ అధికారులను అడిగినప్పటికీ వారు ఎటువంటి చర్యలను తీసుకోవడం లేదు, మా పరధిలోకి రాదని చెప్పడం జరుగుతోంది.

అదేవిధంగా మరొక సెంటిమెంట్ అంశం కోతుల బెడద. కోతులు పంటలను కూడా పండకుండా చేస్తున్నాయి, పంటల స్వభావం మొత్తం కూడా మారిపోయింది. మన మంత్రిగారు చెప్పారు. మనం కురగాయలను వేరే ప్రాంతాల నుంచి దిగుమతి

చేసుకుంటున్నామని దీనికి గల ఒక కారణం కోతులు పంటలను పండకుండా చేయడం. గౌరవ మంత్రి హరీశ్ రావు కోతులను నివారించాడానికి ఒక కార్యక్రమాన్ని జిల్లాలో చెపట్టారు. తెలంగాణ లోని అన్ని జిల్లాల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టి కోతుల బెడదను నివారించాలి. రైతులకు సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేసుకోవడానికి సబ్సిడి ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను. సోలార్ ఫెన్సింగ్ వలన లైట్‌గా షాక్ వస్తుంది కాని దీని వలన పెద్ద అపాయం ఉండదు. ముఖ్యంగా మీ ద్వారా మంత్రిగారికి తెలియజేసే విషయం ఏమంటే ఊరకుక్కల, అడవి పందుల, కోతుల బెడదును నిర్మూలించి రైతులను, ప్రజలను కాపాడాలని కోరుతున్నాను.

శ్రీ టి. హరీశ్‌రావు: గౌరవసభ్యులు సోలిపేట రామలింగారెడ్డి గారు చెప్పిన సమస్య తీవ్రత నా దృష్టికి వచ్చింది, ఆ సమస్య తీవ్రతను గుర్తించాను. వారు మా ప్రక్క నియోజకవర్గ సభ్యులు. వారు చెప్పిన సమస్యను నోట్ చేసుకుంటున్నాను.

శ్రీమతి జి. సునీత (ఆలేరు): అధ్యక్షా, రెండు విషయాలను మీ ద్వారా సభకు తెలియజేయలనుకుంటున్నాను. జీరో అవర్ చాలా చిన్నదిగా ఉంటుంది, కాబట్టి సమస్యను సూటిగా అడిగి సమధానం రాబట్టుకుంటే మిగతా అందరి సభ్యులకు కూడా అవకాశం వచ్చే విధంగా ఉంటుందని నేను సభ్యులందరిని కోరుతున్నాను. రెండో విషయం, ఆలేరు నియోజకవర్గం ఎమ్ ఆత్మకూరు మండలంలో బునాది కాని కాలువ పనుల గురించి గత 9 సంవత్సరాలుగా అనేక ధర్నాలు, దీక్షలు చేశాం . ముఖ్యంగా ఎమ్ ఆత్మకూరు మండలం ఇంటీరియర్ ప్లేస్‌లో ఉన్న ప్రజలు వ్యవసాయం మీదనే ఆధారపడి జీవిస్తుంటారు, వీరికి వ్యవసాయం కాకుండా ఎటువంటి వేరే ఉద్యోగవకాశాలు లేవు. బునాది కాని కాలువ పనుల విషయంలో మేము రీచ్3లో ఉన్నాము.

గతంలో రూ.500కోట్లు మంజూరు అయ్యాయి, పనులు కావడం జరిగింది కానీ నీళ్లు మాత్రం రావడం లేదు. దీనికి గల కారణం రీచ్1లో అలైన్‌మెంట్ దృష్ట్యా పనులు కొన్ని పెండింగ్‌లో ఉన్నాయి. దయచేసి ఇరిగేషన్ మంత్రిగారు స్పందించి మాకు నీళ్లు అందించే విషయంపై సమాధానాన్ని చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ టి. హరీశ్ రావు: గౌరవసభ్యురాలు సునీత మహేందర్ రెడ్డి గారు చెప్పినట్లుగా బునాది కాని కాలువ విషయం చాలా కాలంగా మూలుగుతూ ఉన్న పరిస్థితి ఉంది. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో దీని మీద రెవ్యూ చేయడం జరిగింది. త్వరలోనే భువనగిరి శాసనసభ్యులతో మేము, మా అధికారులందరమూ కలిసి చర్చించి యుద్ధప్రాతిపదికన అవసరమైనటువంటి అన్నిచర్యలు చేపట్టడానికి మేము సిద్ధంగా ఉన్నాము. మేము వారికి సమాధానం కూడా పంపిస్తాము.

శ్రీ జి. కిషోర్ కుమార్ (తుంగతుర్తి): అధ్యక్షా, మొదటిసారిగా నాకు అవకాశం ఇచ్చినందుకు మీకు, శాసనసభ సభలో అడుగు పెట్టడానికి అవకాశమిచ్చిన ముఖ్యమంత్రిగారికి, ఓట్లు వేసి గెలిపించిన ప్రజలందరికి ధన్యవాదములు. ఇరిగేషన్ మంత్రి గారికి తెలియజసే విషయం ఏమంటే తుంగతుర్తి నియోజకవర్గంలో ఉన్న ఎస్సారెస్పీ కాలువకు సంబంధించి కాలువ నెం .69,71 తుంగతుర్తి, తిరుమలగిరి, అర్వపల్లి, నూతన్‌కల్‌కు సంబంధించినది. కాలువ పనులు పూర్తయ్యాయని చెబుతున్నప్పటికి, ఇప్పటికి కేవలం ఒకసారి మాత్రమే కాలువకు నీళ్లు రావడం జరిగింది. గతంలో జలయజ్ఞం పేరుతో కాంట్రాక్టర్‌లకు లాభం చేకూర్చడానికి జరిగిన ధనయజ్ఞం లాగ జరిగింది. కానీ, దీని ద్వారా ప్రజలకు ఎటువంటి ప్రయోజనం చేకూరలేదు.

అదేవిధంగా ఆలేరు శాసనసభ్యురాలు సునీత గారు అడిగినట్లు బునాది కాలువ కూడా మా నియోజక వర్గంలో మోత్కురు మండలంలోకి రావలసి ఉంది. అనేక సార్లు అధికారులను అడిగితే కాలువ పనులు పూర్తయ్యాయి కానీ మధ్యలో చిన్న చిన్న పనులు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పడం జరిగింది. అదేవిధంగా శాలిగౌరారం మండలంలో ఉన్న ఆసిఫ్‌నగర్ కాలువ గురించి కూడా ఇరిగేషన్ మంత్రిగారి దృష్టికి తీసుకొస్తున్నాను. వారు ఈ మూడు విషయాలను దృష్టిలో ఉంచుకుని త్వరితగతిన పనులను పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని కోరుతున్నాను. గతంలో ఉన్నటువంటి డివిజన్‌లను, సబ్ డివిజన్‌లను మారుస్తూ ఆ డిపార్ట్‌మెంట్‌లను అధికారులను అందుబాటులోకి తెచ్చినందుకు, నల్లగొండ జిల్లాకు ఎస్‌ఈని, డివిజన్‌లకు ఏఈ లను నియమించినందుకు ఇరిగేషన్ మంత్రిగారికి ప్రత్యేక ధన్యవాదములు.

శ్రీ టి. హరీశ్ రావు: గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోటు చేసుకున్నాను, త్వరలో సమావేశాన్ని ఏర్పాటు చేసి పరిశీస్తాము.

శ్రీ ఆర్. బాలకిషన్: అధ్యక్షా, నాది మానుకొండూరు నియోజకవర్గం. ఇది ఒక మానవీయ కోణంలో ఆలోచించాల్సిన సందర్భం. కొత్తగా ఏర్పడిన తెలంగాణ శాసనసభ దృష్టికి తీసుకువస్తున్నాను. మానుకొండూరు ప్రజల ఓట్ల ద్వారా నేను శాసనసభ్యుడిగా గెలుపొంది ఇక్కడకు వచ్చాను. కావున వారి సమస్యలను కూడా మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ శాసనసభలో గౌరవనీయ మంత్రి హరీశ్ రావు గారు గతంలో ఉన్న ప్రభుత్వాలను అడగడం జరిగింది.

" హరిశ్చంద్రపద నాటక పంతులు హార్మోనియం చెదలు పట్టినది, యక్షగానం నేర్పే పంతులు ఉప్పరిపనిలో తట్టపట్టెను, యాచకులు నా బుడగాజంగాలు నా పల్లెలను విడిచి పాత బట్టల మూటలు అమ్ముతురో గల్లిలోనా" ఈ పాట సందర్భాన్ని మంత్రి హరీశ్‌రావు గారు గతంలో గుర్తు చేశారు. నేను ఇప్పుడు ఈ పాటను ఎందుకు గుర్తుచేస్తున్నానంటే మాది కరీంనగర్ పట్టణ పరిసర ప్రాంతాలలో ఉన్న నియోజకవర్గం. ఇక్కడ ఉన్న ప్రజలు అనేకమంది కుల వృత్తులను ఆశ్రయించే వారు. వివిధ రకాల కళలను ప్రదర్శిస్తూ పొట్టపోసుకునే కళాకారులతో కూడిన నియోజకవర్గం. ఈ నియోజకవర్గంలో ముఖ్యంగా రామజోగి కులానికి సంబంధించిన ప్రజలు చాలా మంది నివసిస్తున్నారు. వీరు వారసత్వ కళా సంపదను ఒక తరం నుంచి మరొక తరానికి తీసుకపోతున్న తరుణంలో, అప్పుడు ఉన్న సీమాంధ్ర ప్రభుత్వాన్ని మమ్ముల్ని మనుషులుగా గుర్తించండని అనేక సార్లు ధరఖాస్తులు పెట్టడం జరిగింది.

తెలంగాణఉద్యమంలో వారుకూడా కృషిచేశారు. గౌరవనీయ ముఖ్యమంత్రి గారి నియోజకవర్గంలో చాలా మంది రామజోగులు ఉన్నారు, అదేవిధంగా చేర్యాలలో, మానుకొండూరు నియోజకవర్గంలో కూడా ఉన్నారు. తిమ్మాపురం మండలం హుస్నాపూర్ గ్రామంలో గ్రూప్ 1 వ్రాసిన విద్యార్థి ఇంటికి వెళ్లడం జరిగింది. అతని చెల్లెలు కూడా గ్రూప్1 రాయడం జరిగింది. వారిని మీకేమైనా కావాలా? అని అడిగితే మాకేమొద్దు కానీ మా కులం ఏంటో చెప్పండని అడగడం జరిగింది. కాబట్టి ఈ రోజు దాసరులు కోసం నేను అనేక వేదికలపై ప్రశ్నించడం జరిగింది. "గజ్జల కోలటమాడే సిందుయక్షగానాలు, గౌడికట్టలు సాధనసూరులు బుడిబుక్కల ఫకీరు గాళ్లు ఇంటిముందు కాపరిగాళ్లు పెంకటి రాముడి బాలసంతులు ఘనఘన గంటలు పెంకటిగాళ్లు ఏవి నా పల్లెలో అని అడుగుతున్నాను". మాది ఏ కులం అనే అడిగే బుడిగ జంగాలకు ఎస్‌సిలుగా గుర్తించారు కానీ వారికి సర్టిఫికెట్‌లు రావడం ఆలస్యమవుతుంది. ముఖ్యంగా రామజోగి దాసరులకు సంబంధించిన కులాల్లో ఇది ఒక అంశం కావున వారిని కులాలుగా గుర్తించవలసిన అవసరం ఉన్నదని మీ ద్వార సభకు తెలియజేస్తున్నాను. మొట్టమొదటి సారిగా 500మంది ఉద్యమంలో పాల్గొన్న కళాకారులకు ఉద్యోగ భద్రతను కల్పించిన గౌరవ ముఖ్యమంత్రిగారికి ధన్యవాదములు. అదేవిధంగా వారి కులాలను కూడా గుర్తించవలసిన అవసరం ఉన్నదని తెలియజేస్తున్నాను.

శ్రీ టి. హరీశ్ రావు: గౌరవసభ్యులు గారి ఆవేదనను అర్థం చేసుకున్నాను, ఆ విషయాన్ని నోట్ చేసుకున్నాను.

శ్రీ పాయం వెంకటేశ్వర్లు (పినపాక): అధ్యక్షా, ఖమ్మం జిల్లా సమగ్రాభివృద్ధిలో భాగమైనటువంటి గోదావరి ఆధారంగా నిర్మించిన దుమ్ముగూడం ఇందిర సాగర్, దుమ్ముగూడం రాజీవ్ సాగర్ ప్రాజెక్టులు 2005 సంవత్సరంలో ఆనాటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారి చేతులమీదుగా శంఖుస్థాపన చేసి పనులు కూడా ప్రారంభించడం జరిగింది. ఈ రెండు ప్రాజెక్టులు పూర్తయితే ఖమ్మం జిల్లాల్లో 3నుంచి 4లక్షల ఎకరాలకు సంవత్సరంలో రెండు పంటలకు సాగు నీరు అందిచటానికి అవకాశం ఉంది. దీనికోసం వందల కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. బడ్జట్ సమావేశంలో దీనికోసం కేటాయింపులు చేయలేదు. ఈ ప్రాజెక్టులకు ఏవిధమైన క్లియరెన్స్‌లు వచ్చాయో, పనులను వేగవంతంగా చేయటానికి ఏమేమి చర్యలు తీసుకుంటున్నారో జిల్లా ఎమ్ఎల్ఏ లతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయవలసిందిగా, ఖమ్మం జిల్లా సమగ్ర అభివృద్ధి కొరకు కృషి చేయవలసిందిగా ఇరిగేషన్ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ టి. హరీశ్ రావు: గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోటు చేసుకున్నాను. ఈరోజు దానికి సంబంధించిన ప్రశ్న వస్తే వివరంగా మాట్లాడాలని నిర్ణయించుకున్నాం, కానీ ఈ రోజు ఆ ప్రశ్న రాలేదు మరల దీని గురించి పద్దుల విషయం వచ్చినప్పుడు వివరంగా మాట్లాడుతాను. అదేవిధంగా ఈ ప్రభుత్వం ఈ విషయంను సీరియస్ పరిగణిస్తుందని తెలుపుతున్నాను.

جناب محمد معظم خاں(Sri Mohd.Moazam Khan): اسپیکر صاحب! میں آپ کے ذریعہ حکومت سے کہنا چاہ رہا ہوں کہ شہر حیدرآباد میں ساری constituencies میں دیپم اسکیم کے تحت gas cylinders تقسیم کئے گئے تھے،تقریباً عوام کو gas cylinders مل چکے ہیں اور کئی لوگوں کو gas cylinders کے proceedings مل چکے ہیں۔ Gas Agenicies کو حکومت کی طرف سے subsidy نہیں دی گئی، اس لئے لوگوں کو دیپم اسکیم کے تحت gas cylinders نہیں مل رہے ہیں۔اس کے علاوہ جن کو proceedings مل چکے تھے،ان غریب لوگوں کے لئے گیاس کا تیل بند کردیا گیا،اوران لوگوں کوگیاس کا تیل بھی نہیں مل رہا ہے۔اس کی وجہ سے غریب عوام کو کافی تکلیف ہو رہی ہے۔میں آپ کے ذریعہ حکومت سے کہنا چاہ رہا ہوں کہ جن لوگوں کو proceedings مل چکے ہیں،حکومت ان سارے گیاس کمپنیوں کورقم فوری release کرے۔اگر آپ وہ رقم فوری release کریں تو ان لوگوں کو دیپم اسکیم کے تحت گیاس سلنڈرس مل سکتے ہیں۔آج سلنڈرس نہیں مل رہے ہیں اور گیاس کا تیل بھی بند ہو چکا ہے،عوام کافی تکلیفوں سے گزررہی ہے۔جتنے لوگ apply کئے ہیں،وہ حیدرآباد کے سارے غریب لوگ ہیں۔میں آپ سے کہنا چاہتا ہوں کہ آپ حکومت سے کہئے کہ فوری gas agencies کو ہدایت دیں کہ وہ subsidy amount فوری release کریں۔شکریہ۔

శ్రీ టి. పద్మారావు (ఎక్సైజ్ శాఖ మంత్రి)ః గౌరవ సభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను.

12.00 మ. శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం)ః అధ్యక్షా, భారీ నీటిపారుదల శాఖమంత్రిగారికి సంబంధించింది. నేను కోయ భాషలో మాట్లాడుతాను. భద్రాచలం నియోజక వర్గం దుమ్ముగూడెం ఎత్తిపోతల పథకాన్ని రాజీవ్ సాగర్‌గా వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిగారు 2005లో నామకరణం చేశారు. ఆ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలని కోరుతున్నాను. (కోయభాషలో మాట్లాడారు.) దుమ్ముగూడెం ఎత్తి పోతల పథకం వల్ల 35 గ్రామాలకు, 20 వేల ఎకరాల భూమి సాగులోకి వస్తుంది. ఈ ప్రాజెక్టు చాలా ముఖ్యమైంది. తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం నియోజక వర్గానికి లక్ష ఎకరాలను సాగులోకి తీసుకురావాలని చూస్తున్నారు. అక్కడి రైతాంగం అంతా ఆ ప్రాజెక్టు మీద ఆధారపడి ఉన్నారు. ఈ సంవత్సరం కూలీలకు పని లేదు. ఈ లిఫ్ట్ ఇరిగేషన్‌కు రూ.50 కోట్లు కేటాయిస్తే సరిపోతుంది. ఆ ప్రకారంగా నిధులు కేటాయించి దుమ్ముగూడెం ఎత్తి పోతల పథకాన్ని పూర్తి చేయాలని కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్‌రావుః గౌరవ సభ్యులు చెప్పిన దానిని లెజిస్లేచర్ డిపార్ట్‌మెంట్ నుండి లెటర్ తెప్పించుకొని సానుకూలంగా ప్రయత్నం చేస్తాము.

శ్రీ ఆర్. రవీంద్రకుమార్ (దేవరకొండ)ః తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత కొత్త ప్రభుత్వం ఏర్పడింది. ఎంప్లాయిస్ ఫ్రెండ్లీ ప్రభుత్వం అని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఎంప్లాయిస్‌కు సంబంధించి తెలంగాణ రాష్ట్రంలో 58 సంవత్సరాలుగా పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగస్తులకు 60 సంవత్సరాలు చేయాలని కోరుతున్నాను. భారతదేశంలోని 29 రాష్ట్రాలలో 25 రాష్ట్రాలలో పదవీ విరమణ వయస్సును 60 సంవత్సరాలకు పెంచారు. అధికారుల కొరత ఉంది. సుమారు పది సంవత్సరాల నుండి రిక్రూట్‌మెంట్ లేదు. ఉద్యోగాలకు అప్లై చేయాలంటే గరిష్టవయో పరిమితి 35 సంవత్సరాలు ఉంది. వారి గరిష్ట వయో పరిమితి వయస్సును పెంచాలి. ప్రభుత్వ సంస్థలలో పని చేసే ఉద్యోగస్తులకు, కార్పోరేషన్‌లలో, ఫైనాన్సు కార్పోరేషన్సులో పని చేసే ఉద్యోగస్తులకు పెన్షన్ సౌకర్యం లేదు. వారికి పెన్షన్ సౌకర్యం కల్పించాలి. దాని గురించి ప్రభుత్వం ఆలోచన చేయాలి. సివిల్ సర్వీసెస్ అధికారులకు, క్లాస్-4 ఉద్యోగస్తులకు 60 సంవత్సరాలుగా పదవీ విరమణ వయస్సు నిర్ణయించబడింది. తెలంగాణ రాష్ట్రంలో అధికారుల కొరత ఉంది. కాబట్టి ఉద్యోగస్తుల పదవీ విరమణ వయస్సు 58 సంవత్సరాల నుండి 60 సంవత్సరాలకు పెంచాలని కోరుతున్నాను.

శ్రీ టి. పద్మారావుః గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను.

శ్రీ ఎమ్. సుధీర్‌రెడ్డి (మేడ్చల్)ః అధ్యక్షా, హైదరాబాదులోని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించి హుడా పరిధిలో ఉన్న గ్రామ పంచాయితీలను ఎల్ఆర్ఎస్ పరిధిలోకి తీసుకువచ్చారు. 2007 నుండి ఎల్ఆర్ఎస్ ద్వారా గతంలో చేసిన లేఅవుట్సుకు పర్మిషన్ ఇచ్చారు. దాని తరువాత గ్రామాలలో పర్మిషన్ ఇచ్చే అధికారం పంచాయితీ బోర్డులకు లేదు. ప్రతి పేదవాడు ఇల్లు కట్టుకోవాలంటే హుడా ఆఫీసుకు రావాలి. దాని ద్వారా వచ్చే ఇన్‌కమ్‌ను హుడా తీసుకుంటుంది. పంచాయితీలకు ఒక్క పైసా కూడా ఇవ్వడం లేదు. పంచాయితీలు ఆర్థికంగా పరిపుష్టం కావలసిన అవసరం ఉంది. కాబట్టి ఎల్ఆర్ఎస్‌ను కొనసాగించి వచ్చే ఇన్‌కమ్‌లో 50 శాతం నిధులను పంచాయితీలకు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ టి. పద్మారావుః గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ (డోర్నకల్)ః అధ్యక్షా, వరంగల్ జిల్లాలో డోర్నకల్ నియోజక వర్గంలో కొరివి వీరభద్రస్వామి, భద్రకాళి దేవాలయం ఉంది. చాలా పురాతనమైన శైవాలయం . అక్కడ శివరాత్రి నుండి జూన్ నెల వరకు వేల మంది వచ్చి స్వామిని దర్శించుకుంటారు. అక్కడికి వచ్చే భక్తులలో 90 శాతం లంబాడీలే ఉంటారు. ఆ దేవాలయ పునర్నిర్మాణానికి గతంలో రు.1.5 లక్షలు మంజూరు చేశారు. అధికారులు పనులు పూర్తిగా చేయలేదు. నిర్ణీత సమయంలో డబ్బు ఇవ్వకపోవడం వల్ల కేటాయించిన డబ్బులను కూడా పూర్తిగా ఖర్చు పెట్టలేదు. అక్కడ పనులు అసంపూర్ణంగా ఉన్నాయి. శివరాత్రి ఫిబ్రవరి 13న వీరభద్రస్వామి కల్యాణం జరుగుతుంది. ఈ లోపల పనులు పూర్తి చేయాలని, దానికి తగిన విధంగా నిధులు కేటాయించాలని కోరుతున్నాను.

ఏఏ దేవాలయాలకు నిధులు ఎంత మంజూరు చేశారు? పనులు పూర్తి అయ్యాయా, లేదా? ఎండోమెంట్ కమీషనర్, ఛీఫ్ ఇంజనీర్ సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరగా పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోండి. గౌరవ ముఖ్యమంత్రిగారి వద్ద ఎమ్.ఎల్.ఏలతో సమావేశం ఏర్పాటు చేసి దేవాలయాలకు సంబంధించిన పనులు త్వరగా పూర్తి అయ్యేలా చూడండి. కొరివి వీరభద్రస్వామి దేవాలయానికి రూ.2 కోట్లు డిపాజిట్సు ఉన్నాయి.

ప్రభుత్వం కొంత కామన్ గుడ్ ఫండ్ నుండి నిధులు ఇవ్వాలి. శివరాత్రి లోపల దేవాలయం పనులు త్వరగా పూర్తి చేయాలి. తెలంగాణ ప్రాంతంలో దేవాలయాలకు దూపదీప నైవేద్యాలకు కూడా డబ్బులు లేవు. చాలా దేవాలయాలు జీర్ణావస్థలో ఉన్నాయి. మనం కలలు కన్న తెలంగాణ ప్రభుత్వం వచ్చింది. ఎక్కడెక్కడ ప్రాశస్త్యమైన దేవాలయాలు ఉన్నాయో శాసనసభ్యులను అడిగి తెలుసుకొని వాటికి నిధులు మంజూరు చేసి ఆ దేవాలయాలకు పూర్వ వైభవం తీసుకురావాలని కోరుతున్నాను. అర్చకులకు రూ.2500లు సరిపోవడం లేదు కాబట్టి ఆ వేతనాన్ని పెంచాలని కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు: నోట్ చేసుకున్నాను. గౌరవ సభ్యులు కోరిన విధంగా ఆ సమస్య పరిష్కారం చేయడానికి కృషిచేస్తాము.

SRI MALLU BHATTI VIKRAMARKA: Speaker sir, I am on a Point of Order.

I would like to quote from the Practices and Procedures in Parliament written by M.M. Kaul & Shakdhar. Page No.373 – Seating Allotment – The Leader of Opposition and Deputy Speaker is allotted first seat in the front row on the left of the Chair. The Cabinet Ministers and Ministers of the State and the Deputy Ministers' seats are allotted by the Speaker in the front rows on the right side of the Chair in the order of their seniority as intimated by the Secretariat. ఎందుకు చెబుతున్నానంటే మా పార్టీకి చెందిన గౌరవ సభ్యులు రెడ్యానాయక్‌గారు ట్రెజరీ బెంచెస్ వైపు కూర్చున్నారు. ఆయనకు (ట్రెజరీ బెంచెస్ వైపు నుండి) మాట్లాడడానికి అవకాశం ఇచ్చారు. మీరు ఆల్‌రెడీ ఏ పార్టీకి ఎటువైపు బ్లాక్ అనేది కేటాయించారు. రెడ్యానాయక్‌గారి యాంటీ డిఫెక్షన్ పిటిషన్ గురించి మీ దృష్టికి తెచ్చాము. ఎవిడెన్స్ క్లియర్‌గా కనపడుతుంది. ఎందుకు చర్య తీసుకోలేదు? నిండు సభలో ఇంతకంటే ఎవిడెన్స్ ఏమి కావాలి? సభ్యులకు సీట్సు అలాట్ చేయలేదని అనవచ్చు కాని బ్లాక్ అలాట్ చేశారు.

12.15 ము. ఒకవేళ మీరు బ్లాక్స్ అలాట్ చేయలేదంటే మేము అటు వైపు వచ్చి కూర్చుంటాము.

(ట్రెజరీ బెంచ్‌ల నుండి అంతరాయం)

మీరు గవర్నమెంట్‌ని మాకు అప్పగిస్తే మీకంటే బాగా పరిపాలించి చూపిస్తాము. అనర్హతవేటు పై పిటీషన్ ఇచ్చాము. దీనినే ఎవిడెన్స్‌గా తీసుకొని దానిపై వెంటనే చర్య తీసుకోవాలని గౌరవసభాపతి గారిని కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు : అధ్యక్షా, సభలో మనకు 294 సీట్లున్నాయి. అది మనకు తెలియనిది కాదు. వాస్తవానికి మనం 119 మంది సభ్యులున్నాం. ఆ సీట్లను రీ ఆర్గనైజ్ చేసుకునే పనిలో ఉన్నాము. అందువల్ల సీట్లు అలాట్ చేయలేదు. వచ్చే సెషన్ నాటికి చేయాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. అందరి సహకారంతో సీట్స్ అలాట్‌మెంట్ ప్రాసెస్‌ని మొదలుపెడదాం. 119 సీట్ల వరకే చేసుకోవాలా లేక రీఆర్గనైజేషన్ ప్రకారం మనకు 153 సీట్లు రాబోతున్నాయి కాబట్టి ఆ ప్రకారం చేసుకోవాలా అని ఆలోచిస్తున్నాము. విపక్షసభ్యులందరితో మాట్లాడాలి. సీట్లు ఎట్లా ఉండాలి అని చర్చించుకుందాం. మొన్ననే ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారు, కూర్చోవడం ఇబ్బందిగా ఉందని అన్నారు. సీట్లు ప్రాపర్‌గా ఉండే విధంగా, అన్ని సౌకర్యాలు ఉండే విధంగా సింగిల్ సీట్ చేయాలనే ఆలోచనతో ఉన్నాము. మీ సమక్షంలో అందరి విపక్ష సభ్యులతో మీటింగ్ పెట్టండి. సీట్ల అరేంజ్‌మెంట్‌కి మనం ప్లాన్ చేసుకుందాం.

మిస్టర్ స్పీకర్ : ఇంక ఫర్దర్ డిబేట్‌కి ఆస్కారం లేదు. అనర్హతవేటుకు సంబంధించి మీరు ఇచ్చినటువంటి నోటీసుపై రాజ్యాంగానికి అనుగుణంగా, పద్ధతి ప్రకారం చేయవలసిన అవసరం ఉంటుంది. We are proceeding accordingly.

శ్రీ ఏ. జీవన్ రెడ్డి (ఆర్మూర్): అధ్యక్షా, నాకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ ప్రభుత్వం పూర్తిగా రైతు సంక్షేమ ప్రభుత్వంగా భావిస్తున్నాను. నేను ఒక రైతు బిడ్డని. రైతే రాజ్యం, రైతు లేనిదే రాజ్యం లేదు. రైతులు దేశానికి వెన్నెముక అని అన్ని పార్టీల సభ్యులు ఎన్నికల ముందు చెప్పారు. మా ప్రభుత్వం దానిని ఆచరణలోకి తీసుకొచ్చి, రైతులకు రుణ విముక్తి కల్పించడానికి రూ. 17,000 కోట్లును మాఫీ చేసింది. ఈ ఘనత మా ప్రభుత్వానిది. రూ. 480 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడి ఇచ్చిన ఘనత మా ప్రభుత్వానిది, మా గౌరవ ముఖ్యమంత్రి గారిదని తెలియజేస్తున్నాను. మా ఆర్మూరు ప్రాంతంలో గత పాలకుల వైఖరి వల్ల ఎర్రజొన్న రైతులకు అన్యాయం చేసింది. ఈ విషయమై నేను స్వయంగా ఆరు రోజుల నిరాహారదీక్ష చేసాను. ప్రస్తుత ముఖ్యమంత్రి గారు ఆర్మూరుకు వచ్చి వారి సమస్యను తీర్చారు. వారికి రూ. 11.50 కోట్లు కేటాయించినందుకు మా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అధ్యక్షా. పసుపు వ్యవసాయానికి సంబంధించినది. పసుపు బంగారంతో సమానమని మా తాత చెప్పేవారు. గతంలో ఒక క్వింటాల్ పసుపు అమ్మినప్పుడు ఒక తులం

బంగారం వచ్చేది. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ఇప్పుడు పసుపుకు మంచి ధర రావడం లేదు. పసుపు అంటే మంచికి శుభసూచకం. ఉదయం లేచినప్పటి నుండి సాయంత్రం వరకూ పసుపు చాలా అవసరం. పసుపు లేనిదే మనం జీవించలేము. ఆర్మూరు నియోజకవర్గంలోని రైతులు పసుపును పండించి ఎగుమతి చేస్తున్నారు. మా పసుపుకి కనీస మద్దతుధర రావడం లేదు. అందువల్ల పసుపుకి కనీస మద్దతుధర కల్పించాలని కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్ రావు : అధ్యక్షా, యువ శాసనసభ్యుడు జీవన్‌రెడ్డి గారి ఆవేదనను అర్థం చేసుకున్నాను. తప్పకుండా ఈ ప్రభుత్వం పసుపు రైతులను ఆదుకోడానికి అన్ని రకాల చర్యలను తీసుకుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ టి. రామ్మోహన్ రెడ్డి (పరిగి): అధ్యక్షా, పరిగి నియోజకవర్గానికి కేంద్రప్రభుత్వం నుండి కొన్ని గ్రాంట్లు రావలసి ఉన్నాయి. రాష్ట్రప్రభుత్వం నుండి లేఖలు కేంద్ర ప్రభుత్వానికి వెళ్లాలి. ఒక రైల్వే లైన్ పరిగి నుండి కొడంగల్, నారాయణ్‌పేట్, మక్తల్ వరకూ వెళ్లవలసిన అవసరం ఉంది. నేను స్వయంగా మునియప్ప గారిని పరిగికి తీసుకెళ్లాను. రైల్వేలైన్‌కి సంబంధించి సర్వే చేయించడం జరిగింది. దానికి సంబంధించి యాభై శాతం కేంద్రప్రభుత్వం భరిస్తుందని ఒక లేఖను రాష్ట్రప్రభుత్వ ముఖ్యకార్యదర్శి గారికి రాయడం జరిగింది. గత ప్రభుత్వంలో, ఆర్ అండ్ బి శాఖ మంత్రి గారు, ముఖ్యమంత్రి గారు ఆ ఫైల్‌పై సంతకం చేయడం జరిగింది. ఎన్నికలు రావడంతో ఎలక్షన్ కోడ్ అమల్లో ఉండడం వల్ల ఆ ఫైల్‌ను గవర్నర్ గారికి పంపించడం జరిగింది. గవర్నర్ గారు కూడా దానిపై సంతకం చేసి ఎలక్షన్స్ అయిన తరువాత కొత్త ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి గారికి పంపించి జీఓ విడుదల చేయాలని రాసి పంపించారు. ఈ విషయంలో రాజశేఖర రెడ్డి గారు 1.7.2014 నాడు ఒక ఉత్తరం రాయడం జరిగింది. సుమారు నాలుగు నెలల క్రితం ఉత్తరం రాయడం జరిగింది. సానుకూలంగా పరిశీలిస్తామని లేఖలో పేర్కొన్నారు. ఇంతవరకూ కేంద్రప్రభుత్వానికి లేఖ రాయలేదు. అందువల్ల రైల్వే బడ్జెట్‌లో మనకు అవకాశం దొరకలేదు. కాబట్టి రైల్వే శాఖకు సంబంధించిన లేఖను కేంద్రప్రభుత్వానికి తప్పకుండా పంపించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, ఛాదర్‌ఘాట్ నుండి వరంగల్ వెళ్లే రోడ్డు నేషనల్ హైవే. ఛాదర్‌ఘాట్ నుండి వరంగల్ వరకూ రోడ్ వైడెనింగ్ జరిగింది. అంబర్‌పేట్‌లో రెండు వైపులా సమాధులు ఉన్న కారణంగా అక్కడ రోడ్ వైడెనింగ్ జరగని కారణంగా వేలాది వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ జామ్ అవుతుంది. 6వ నంబర్ చౌరస్తా దగ్గర ఫ్లైఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం చేయాలని మున్సిపల్ అధికారులని కోరితే, వారు కన్సల్టెన్సీ ఏర్పాటుచేసి ఫ్లైఓవర్ ఆవశ్యకతను తెలియజేశారు. నేషనల్ హైవే కాబట్టి నివేదికను కేంద్రప్రభుత్వానికి పంపించాలి. నేను నితిన్ ఘడ్కరి గారిని కూడా కలిసాను. సుమారు రూ. 97 కోట్లు ఖర్చు అయ్యేటువంటి ఈ ఫ్లైఓవర్‌కి రూ. 18 కోట్లు ఈ బడ్జెట్‌లో శాంక్షన్ చేసి రాష్ట్రప్రభుత్వానికి పంపించడం జరిగింది. దానికి సంబంధించి ల్యాండ్ అక్విజిషన్ చేసి కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపిస్తే, వాళ్లు వెంటనే ఫ్లైఓవర్ నిర్మాణానికి సిద్ధంగా ఉన్నామని లెటర్ పంపించారు. 6వ నంబర్ ఫ్లైఓవర్ నిర్మాణానికి కావలసిన చర్యలు తీసుకోవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు : అధ్యక్షా సీనియర్ సభ్యులు కిషన్‌రెడ్డి గారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాను.

శ్రీ డి. వినయ్ భాస్కర్ (వరంగల్–పడమర): అధ్యక్షా, ఈ సభలో నా నియోజకవర్గ సమస్యలను ప్రస్తావించడానికి అవకాశం కల్పించినందుకు మీకు కృతజ్ఞతలు. గత అయిదు సంవత్సరాల్లో అయిదు నిమిషాలు కూడా మాట్లాడడానికి అవకాశం రాలేదు. అయిదు నెలలు గడవక ముందే మా నియోజకవర్గ ప్రజల సమస్యలపై మాట్లాడేందుకు అవకాశం కల్పించినందుకు మాకు సంతోషంగా ఉంది. నేను ప్రాతినిథ్యం వహించే నియోజకవర్గం వరంగల్ జిల్లాకు ఒక ప్రధాన నగరం. ఖాజీపేట్ గురించి మీకు తెలియనిది కాదు. ఖాజీపేట్‌లో రైల్వే జంక్షన్ ఉంది అధ్యక్షా. ఒకప్పుడు కళకళలాడుతూ ఉండేది ఆ జంక్షన్. సమైక్య రాష్ట్రంలో 10-15 వేల ఉద్యోగులను రెండు వేలకు కుదించారు. బాధ్యత కలిగిన ప్రతినిధిగా నేను అనేకసార్లు ఆందోళన కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. అక్కడ కోచ్ ఫ్యాక్టరీ రావాలి, ఆ జంక్షన్‌ను డివిజన్ స్థాయిలో మెరుగుపరచాలని ఉద్యమాలు చేసినప్పుడు కేంద్రప్రభుత్వం దిగివచ్చి వేగన్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌ను నెలకొల్పడానికి అవకాశం కల్పించారు. అక్కడ స్థలం కేటాయించడం జరిగిందని రెవెన్యూ అధికారులు చెప్పారు. అక్కడ దేవాదాయ భూములున్నాయని చెప్పారు. ఆ యూనిట్‌ని నెలకొల్పడానికి నిధులను కూడా కేటాయించారు. ఆ పనులు నత్తనడకన నడుస్తున్నాయి. ఆ పనులు వేగవంతం కావడానికి ఎన్ని నిధులు అవసరమవుతాయి? భూముల గురించి ఎందుకు ఆటంకం కలిగిస్తున్నారు. 2005-06 సంవత్సరంలో రెఫరల్

హాస్పిటల్ కావాలని అడిగారు. ఖాజీపేట్‌లో సుమారు యాభై వేల మంది నివసిస్తున్నారు. రెఫరల్ హాస్పిటల్ కావాలని ఆందోళన చేస్తే దానిని మంజూరు చేయడం జరిగింది. అందుకు రూ. 40 లక్షలు మంజూరయ్యాయి. ఆ నిధులు ఏమయ్యాయి? మౌలిక సదుపాయలు కల్పించామంటున్నారు కాని ఎక్కడా కనపడడం లేదు. ఖాజీపేట బ్రిడ్జి శిథిలావస్థలో ఉంది. ఈ విషయాన్ని అనేక సందర్భాలలో నేషనల్ హైవే అథారిటీ వారి దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగింది. అయినప్పటికీ వైడెనింగ్ చేయడం లేదు. స్కూలు పిల్లలు ప్రమాదానికి గురవుతున్నారు. బ్రిడ్జిని అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటుందా? నా నియోజకవర్గంలో రైల్వే స్కూల్స్ ఉన్నాయి. పదవ తరగతి అయిన వెంటనే జూనియర్ కాలేజీలు లేనందువల్ల చాలా మంది కాలేజీలకు వెళ్లడం లేదు. ఈ ప్రభుత్వం విద్యకి, వైద్యానికి ప్రాధాన్యత ఇస్తుంది. అనేక కోట్ల రూపాయలకు కేటాయిస్తుంది. ఖాజీపేట ప్రాంతంలో రిఫరల్ ఆసుపత్రి, జూనియర్ కాలేజీలను ఏర్పాటు చేసే విషయంపై చర్యలు తీసుకోవాలని గుర్తు చేస్తున్నాను. ఈ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వమని ప్రజలు నమ్మకంతో ఉన్నారు కాబట్టి ఖాజీపేట ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్ రావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను.

**12.30 ప.** డా.జి.చిన్నారెడ్డి (వనపర్తి): అధ్యక్షా, నేను ప్రస్తావించబోయే అంశం నిజాం షుగర్ ఫ్యాక్టరీకి సంబంధించినది. దయచేసి గౌరవ మంత్రివర్యులను నోట్ చేసుకొని తగు చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా కోరుతున్నాను. నిజాం షుగర్ ఫ్యాక్టరీ చరిత్ర మనకందరికీ తెలియంది కాదు. ఆనాడు హైదరాబాదు రాష్ట్రాన్ని పరిపాలించిన నిజాం ప్రభువు ఏషియా ఖండంలోనే అతి పెద్ద షుగర్ ఫ్యాక్టరీగా బోధన్‌లో నిజాం షుగర్ ఫ్యాక్టరీని స్థాపించడం జరిగింది. ఈ షుగర్ ఫ్యాక్టరీకి చెరకు అందించేందుకు నిజాంసాగర్ ప్రాజెక్టు కింద 25 ఎకరాల భూమిని చెరకు పంట పండించేందుకు కేటాయించారు. అటువంటి గొప్ప నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో 2004 సంవత్సరం కంటే ముందు ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు గారు వేలాది కోట్ల రూపాయల విలువైన ఈ ఫ్యాక్టరీని ఖజానాకు ఒక్క చిల్లిగవ్వ రాకుండా ఒక ఆంధ్ర పారిశ్రామిక వేత్త అయిన డెల్టా పేపర్ మిల్స్ వారికి అప్పనంగా అప్పజెప్పడం జరిగింది. 2004 సంవత్సరంలో జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి అధికారంలోకి వచ్చిన తరువాత రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నారు. మేము మా ప్రభుత్వాన్ని నిలదీసి నిజాం షుగర్ ఫ్యాక్టరీని అమ్మడం వల్ల ప్రభుత్వానికి లాభం జరగకపోగా ప్రభుత్వం నష్టపోయింది కాబట్టి నిజాం షుగర్ ఫ్యాక్టరీని తిరిగి స్వాధీనం చేసుకోవాలని చాలా పెద్దఎత్తున గొడవ చేశాం. ఇప్పుడు ఉప సభాపతిగా ఉన్న పద్మా దేవేందర్ రెడ్డి గారు అప్పుడు కూడా టి.ఆర్.ఎస్ పార్టీ సభ్యులే. మా అందరిని కలిపి రత్నాకర్ రావు గారి ఆధ్వర్యంలో ఒక హౌస్ కమిటీని ఏర్పాటు చేశారు. సభ్యులం ఎవరం వచ్చినా రాకపోయినా నేను మరియు పద్మా దేవేందర్ రెడ్డి గారు మాజీ ఎంపీ పండిట్ నారాయణ రెడ్డి సహకారంతో ఒక ఏకగ్రీవ రిపోర్టును ప్రభుత్వానికిచ్చి నిజాం షుగర్ ఫ్యాక్టరీని తిరిగి స్వాధీనం చేసుకోవాలనే రెకమండేషన్‌ను ఇవ్వడం జరిగిందని మీద్వారా సభ దృష్టికి తీసుకొస్తున్నాను. మొన్న జరిగిన ఎన్నికల కంటే ముందు గౌరవ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు గారు బోధన్‌లో, నిజామాబాద్‌లో జరిగిన ఎన్నికల ప్రచారంలో వారు చెప్పిందేమిటంటే టి.ఆర్.ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే నిజాం షుగర్ ఫ్యాక్టరీని స్వాధీనపర్చుకుంటామని అన్నారు. ఇప్పటికి కూడా నిజాం షుగర్ ఫ్యాక్టరీ ఆవరణలో కార్మికులు, ఉద్యోగులు, రైతులు నిరాహార దీక్షలు చేస్తున్నారు.

ఈ సంవత్సరం జనవరి 9వ తేదీనాడు రాష్ట్ర హైకోర్టు ఒక డైరెక్షన్ ఇవ్వడం జరిగింది. ) "The States that are entrusted to the group of institutions may go on. However, final decision as to privatization of the Nizam Sugar Factory shall not be taken until further orders." అనే ఆర్డర్‌ను మన గౌరవ హైకోర్టు ఇవ్వడం జరిగింది. అందువల్ల సాధ్యమైనంత త్వరగా నిజాం షుగర్ ఫ్యాక్టరీని ప్రభుత్వం స్వాధీనపరచుకోవాలని తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ టి. హరీశ్ రావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు చిన్నారెడ్డి గారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాము.

శ్రీ కోనేరు కోనప్ప (సిర్పూర్ ): అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన మొట్టమొదటి శాసనసభలో మాట్లాడే అవకాశం కల్పించిన నా నియోజకవర్గ ప్రజలకు పాదాభివందనాలు, హృదయపూర్వక నమస్కారాలు తెలియజేస్తున్నాను. నా నియోజకవర్గంలో సిర్పూర్ పేపర్ మిల్లు 75 సంవత్సరాల క్రితం ప్రారంభించి ఉత్పత్తి చేస్తున్నది. దాదాపు రెండు నెలల నుంచి పేపర్ మిల్లు నష్టాలలో ఉన్నదని ఉత్పత్తిని నిలిపేసినందున సుమారు 2000 మంది కాంట్రాక్టు కార్మికులు డ్యూటీలు లేక ఇబ్బందులు పడుతున్నారు. పర్మినెంట్

ఉద్యోగులకు కూడా నెల రోజుల నుంచి జీతాలు లేవు. ఈ సందర్భంలో పెద్దలు చంద్రశేఖర్‌రావు గారు, నాయిని నర్సింహా రెడ్డి గారు జోక్యం చేసుకొని యాజమాన్యాలకు రావలసిన రూ.6 కోట్ల బకాయిలను ఒక్క రోజులోనే విడుదల చేయడం జరిగింది. అయినప్పటికీ మరో రూ.100 కోట్ల రుణం దొరికితే గాని కంపెనీని నడిపించలేమని మొండికేశారు. నేను గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరేదేమిటంటే యాజమాన్యం విషయంలో ఒకసారి పరిశీలన జరిపి మిల్లుల్లో నష్టాలు ఎందుకొస్తున్నాయి, బ్యాంకులతో ఒప్పించి రూ.100 కోట్లు రుణం ఇప్పించి ఆ కంపెనీని నడిపిస్తారా? కంపెనీని నడిపించే ఉద్దేశం ఉంటే ఒక ఐ.ఏ.ఎస్ అధికారి పర్యవేక్షణలో ఈ కంపెనీ స్థితిగతులను పరిశీలించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తూ వెంటనే ఈ కంపెనీని ప్రారంభం చేయడానికి తగిన చర్యలు తీసుకోవలసిందిగా మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ టి. హరీశ్ రావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు కోనేరు కోనప్ప గారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాము.

శ్రీమతి అజ్మీరా రేఖ (ఖానాపూర్): అధ్యక్షా, ఒక గిరిజన బిడ్డగా నన్ను ఎమ్మెల్యేగా గెలిపించినందుకు ముందుగా నా నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అలాగే గౌరవ ముఖ్యమంత్రి గారికి కూడా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇప్పటివరకు మా గిరిజనులను కేవలం ఓటు వరకే వాడుకొని పక్కకు పడేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 500 జనాభా ఉన్న లంబాడా తండాలను గ్రామ పంచాయతీలను చేస్తామని మేనిఫెస్టోలో పెట్టారు. ఇప్పటివరకు లంబాడా తండాలను గ్రామ పంచాయతీలను చేస్తామని, చేయలేదు అది ఎప్పటిలోగా చేస్తారు? కొన్ని లంబాడా తండాలలో 200 మంది జనాభా మాత్రమే ఉన్నారు. చుట్టుపక్కల 14 కిలో మీటర్ల దూరం వెడితే గాని తండాలు, గూడాలు కాని కనిపించవు. ఇటువంటి వాటిని గ్రామ పంచాయతీలు చేస్తారా అని గౌరవ ముఖ్యమంత్రిని అడుగుతున్నాను. అంతే కాకుండా, గిరిజన యూనివర్సిటీని మా ఆదిలాబాద్ జిల్లాలో ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ఉట్నూరు మండలంలో 200 ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నది కాబట్టి గిరిజన యూనివర్సిటీని ఉట్నూరు మండలంలో ఏర్పాటు చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ టి. హరీశ్ రావు: అధ్యక్షా, గౌరవ సభ్యురాలు శ్రీమతి అజ్మీరా రేఖ గారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాము.

جناب ٹی راجا سنگھ (Sri T.Raja Singh): اسپیکر صاحب! پہلے تو میں آپ کا، یہاں پر موجود سبھی ایم ایل ایز کا، منسٹر س کا، اور خاص طور پر ہماری ریاست تلنگانہ کے سی ایم صاحب جناب چندر شیکھر راؤ صاحب کا شکریہ ادا کرتا ہوں جنہوں نے ہندی کو اہمیت دے کر مجھے یہاں پر بات کرنے کا موقع دیا ہے۔ صاحب! تلنگانہ جو ہماری ریاست ہے، اسے Mini India کہا جاتا ہے، ہماری اس تلنگانہ ریاست میں مختلف علاقوں سے آ کر لوگ کئی برسوں سے یہاں پر رہ رہے ہیں، جیسے راجستھانی، مہاراشٹرن، کرناٹک، ملیالم، بہاری، بنگال اور گجرات سے کئی ہزاروں کی تعداد میں کئی برسوں سے ہماری اس تلنگانہ ریاست میں رہ رہے ہیں، لیکن ان کو ہماری ریاست تلنگانہ بننے کے بعد بہت ساری تکلیفوں کا سامنا کرنا پڑ رہا ہے، ان کو اسکالرشپس میں مشکل ہو رہی ہے، راشن کارڈ اور آدھار کارڈ بنانے میں بہت ساری تکلیفیں ہو رہی ہیں۔ جب یہ راشن کارڈ یا آدھار کارڈ بنانے جاتے ہیں، تو ان سے کہا جا رہا ہے کہ آپ یہاں تلنگانہ کے رہنے والے نہیں ہیں، آپ راجستھان کے ہیں، آپ گجرات کے ہیں، آپ مہاراشٹرا کے ہیں، آپ کا راشن کارڈ اور آدھار کارڈ یہاں پر نہیں بنے گا۔ میں آپ سے یہ گزارش کرنا چاہتا ہوں کہ یہاں پر جتنے بھی ہمارے ایم ایل ایز موجود ہیں، ہر اسمبلی میں کرناٹک، مہاراشٹرا، مختلف علاقوں کے لوگ اور ہندی بولنے والے اور نہ بولنے والے رہتے ہیں، میں آپ سے یہ گزارش شکرتا ہوں کہ ان سبھی کو انصاف ملے، اگر آپ تھوڑی سی احتیاط برتیں گے، جیسے ہماری ریاست تلنگانہ میں جتنی بھی فیکٹریاں ہیں، ان میں جتنے بھی لوگ کام کرنے والے ہیں، مہاراشٹرین، گجرات، راجستھانی اور دوسرے علاقوں کے لوگ آپ کو ملیں گے، وہ سارے کے سارے غریب لوگ ہیں، ان لوگوں کو کام کرنا ہے اور کھانا ہے، یہ ان کی حالت ہے۔ ہماری حکومت کی جو اسکیمیں نکلتی ہیں، ان اسکیموں کا اگر ان کو فائدہ ملنا ہے، تو میں آپ سے یہ گزارش کرتا ہوں کہ ان کو راشن کارڈ اور آدھار کارڈ اور کاسٹ سرٹفیکیٹ ملے جیسی کچھ اسکیم بنائیں گے تو ٹھیک رہے گا۔ ساتھ ہی ساتھ میں ایک چھوٹی سی بات کہنا چاہوں گا کہ ہندی زبان کے ساتھ تھوڑی سی نا انصافی ہو رہی ہے، جنہیں کہا جا رہا ہے کہ آپ ہندی بولنے والے ہیں، آپ کو یہاں رہنے کا حق نہیں ہے۔ وہ لوگ پہلے کانگریس میں تھے، پھر ٹی ڈی پی میں، پھر بی جے پی میں، اور اب ٹی آر ایس کا کھنڈوا ڈال کر میرے حلقۂ اسمبلی میں کچھ غنڈہ گردی کر رہے ہیں، زمینوں پر قبضہ کر رہے ہیں، جہاں پر کوئی عمارت تعمیر ہو رہی ہے، اس کو نا جائز اور غیر قانونی بتا کر اس کو منہدم کرنے جا رہے ہیں۔ میں آپ سے کہنا چاہتا ہوں کہ میں نے سی ایم صاحب کی ایک تقریر میں سنا تھا کہ اگر کوئی بھی غنڈہ گردی کرے گا، چاہے وہ میرے خود کے، میرے خاندان کے لوگ ہوں یا میری پارٹی کے لوگ ہوں، میں ان سب کے خلاف کاروائی کروں گا، یہ ہمارے سی ایم صاحب نے کہا تھا۔ میں آپ سے گزارش کرتا ہوں کہ ان کے خلاف بھی کاروائی ہو اور ہندی بولنے والوں کے ساتھ انصاف ہو۔ شکریہ۔

جناب نائنی نرسمہا ریڈی (Sri Naini Narsimha Reddy): اسپیکر صاحب! راجا سنگھ بھائی نے کہا کہ ہندی بولنے والوں کے لئے راشن کارڈ نہیں بن رہا ہے، یہ غلط ہے، زبان کی بنیاد پر نہیں، بلکہ غریبی کی بنیاد پر کارڈ بنے گا، ہر غریب کو کارڈ ملے گا، کسی کو deny نہیں کیا جائے گا۔ دوسری بات آپ نے غنڈہ گردی کی کہی، کوئی بھی غنڈہ گردی کرے گا، ہم tolerate نہیں کریں گے، ہماری حکومت ان غنڈوں کو کچل کر رکھ دے گی اور ان کو allow نہیں کرے گی۔ آپ نے جو بھی مسئلہ اٹھایا، ہم نے نوٹ کر لیا، آپ کو اس کا جواب ملے گا۔

శ్రీ బానోత్ మదన్‌లాల్ (వైరా): అధ్యక్షా, నేను ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నాను. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2009కి ముందు నా నియోజవర్గం ఈ రాష్ట్ర శాసనసభలో ప్రతిపక్ష నాయకుల ఆధీనంలో ఉన్న

నియోజకవర్గం. అందులో ప్రధానంగా స్వర్గీయ బోడేపూడి వెంకటేశ్వరరావు గారు అదే విధంగా ఇప్పుడు శాసనసభ్యులుగా ఉన్న మా గౌరవ రాంరెడ్డి వెంకట్ రెడ్డి గారు కూడా ప్రాతినిధ్యం వహించినటువంటి నియోజకవర్గం నాది. నా నియోజకవర్గంలో 30,000 ఎకరాలకు సాగునీరు, 8 మండలాలలో త్రాగునీరు అందించే మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టు ఉన్నది. దీని కింద రెండు ప్రధానమైన కాలువలున్నాయి. ఈ కాలువలను గత ప్రభుత్వం "జైకా" నిధులతో సగం మాత్రమే మోడ్రనైజేషన్ కింద చేపట్టడం జరిగింది. చివరి భూములకు సాగునీరు అందాలంటే కష్టంగా ఉన్నది కాబట్టి మిగతా కాలువలను రిపేర్ చేయడం కోసం ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవాలని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

అదే విధంగా పైరా రిజర్వాయర్‌కు ఎగువన కేవలం రెండు కిలోమీటర్ల దూరంలో నాగార్జునసాగర్ కెనాల్ పోతున్నది. కానీ 8 మండలాలలోని 35,000 ఎకరాలకు సాగునీరు అందించే ప్రాజెక్టుకు నికర జలాలు లేనందున రైతులు ఇబ్బంది పడుతున్నారు. ప్రతి సంవత్సరం పంటలు ఎండిపోయి రైతులు ఇబ్బందులు పడుతున్నారు కాబట్టి దయచేసి కనీసం 7 టి.ఎం.సిల నికర జలాలను నాగార్జునసాగర్‌తో అనుసంధానం చేసి అందించాల్సిందిగా కోరుతున్నాను. అదే విధంగా కాకతీయుల కాలం నుంచి ఉన్న పోలారు చెరువు నా నియోజకవర్గంలో ఉన్నది. దీనిని పునరుద్ధరించమని జలగం వెంకట్రావు గారు కోరడం జరిగింది. కానీ ఇప్పటివరకు ఆ చెరువును పునరుద్ధరించలేదు. కాబట్టి మన ప్రభుత్వంలోనైనా ఆ చెరువును పునరుద్ధరిస్తే 6,000 ఎకరాలకు సాగునీరు, కొన్ని గ్రామాలకు త్రాగునీరు కూడా అందించడానికి అవకాశముంటుంది. కాబట్టి ఈ రెండు విషయాలలో ప్రభుత్వం తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ టి. హరీశ్ రావుః అధ్యక్షా, గౌరవ సభ్యులు బానోత్ మదన్‌లాల్ గారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాము.

శ్రీ చిట్టెం రాంమోహన్ రెడ్డి (మక్తల్) ః అధ్యక్షా, ముందుగా మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నా నియోజకవర్గం మక్తల్, మహబూబ్‌నగర్ జిల్లా. నా నియోజకవర్గం నుంచే భీమా ఎత్తిపోతల పథకం మొదలవుతుంది. నా నియోజకవర్గం నుంచే కృష్ణా నది, భీమా నది రావడం జరుగుతుంది.

12.45 మ. అలాంటి నా నియోజకవర్గంలో నర్మం మండలంలో కోయల్‌సాగర్, ఎత్తిపోతల పథకం ద్వారా నీరు పోవడం జరుగుతుంది. గ్రావిటి ఫోర్సునుంచి వస్తుంది ప్రమాదం ఏమిటంటే, అక్కడ వున్న అధికారులు అంతా కూడా ఆంధ్రా వారే. ఏది చెప్పినా స్పందించరు. ఆగస్టు రెండవ తేదీ నుంచి కోయల్‌సాగర్ ప్రాజెక్టు నీరు పంపిణీ చేస్తున్నారు. కాని మా మండలంలోని గ్రామాలకు నీరు త్రాగడానికి లేదు. చెరువులు నింపడం లేదు. స్పందించడం లేదు. రైతులు చాలా పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తున్నారు . నష్టపోతున్నారు . అంటే కూడా స్పందించడం లేదు. రైతులకు అవగాహన కల్పిస్తూ, వున్నా, అధికారులు, పోలీసులు కేసులు పెట్టినా కూడా రైతులకు నచ్చచెప్పి ముందుకు తీసుకుపోవడం జరుగుతున్నది . ఇరిగేషన్ మంత్రిగారు ఇక్కడే వున్నారు . మా దగ్గర భీమా ప్రాజెక్టు ఉంది. దాని కింద చంద్రగడ్ లిఫ్టుకు రెండూ ఓవర్ లాప్ అవుతున్నది . దాదాపు 6 వేల ఎకరాల ఆయకట్టుకు ఇంతవరకు అధికారులు ఎప్పుడూ స్పందించకుండా ల్యాండ్ ఎక్విజిషన్ చేయకుండా, వున్నారు . చంద్రగడ్ ప్రాజెక్టు లిఫ్టు దాదాపు కోట్ల రూపాయలు ఇంతకు ముందు వున్న ప్రభుత్వం ఇస్తే నిర్వీర్యం అయిపోయినా, శాసనసభ్యులు పట్టించుకోకుండా వుండడం వల్ల, నష్టం జరుగుతుంది. రైతులకు అన్యాయం జరుగుతా వుంది . మంత్రిగారు ఇక్కడే వున్నారు . రైతులకు సహకరించాలని మీద్వారా మంత్రిగారిని కోరుచున్నాను .

శ్రీ టి . హరీష్‌రావు:- రాంమోహన్‌రెడ్డి గారు చెప్పిన విషయాలను నోటు చేసుకున్నాను . తప్పకుండా చర్య తీసుకుంటాము .

శ్రీ వి. సతీష్ కుమార్ (హుస్నాబాద్):- అధ్యక్షా, నేను ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం హుస్నాబాద్. ఈ నియోజక వర్గం గురించి మీకు బాగ తెలుసు. అక్కడ చదువుకున్నారు మీరు. 7 సంవత్సరాల క్రితం నా నియెజకవర్గంలోమూడు ప్రాజెక్టులు తీసుకోవడం జరిగింది . అది మిడ్ మానేరు కంప్లీటు అయిన తరువాత తోటపల్లి, ఓబులాపురం కూడ గౌరవెల్లి, ప్రాజెక్టు తీసుకోవడం జరిగింది . తోటపల్లి, ఓబులాపురం ప్రాజెక్టువస్తే, ఇంతవరకు కాంట్రాక్టరు పని తీసుకున్నా పనులు మొదలు పెట్టలేదు . పదేపదే చెప్పినా ఆ కాంట్రాక్టరు చేయడం లేదు . పదేపదే మేము ఇరిగేషన్ అధికారులను అడిగాము . కాంట్రాక్టరు వచ్చి పని ప్రారంభిస్తామని అన్నారు గాని ఏ మాత్రం కార్యక్రమాలు చేయడం లేదు . కాబట్టి దానిని గురించి విచారించాలని కోరుచున్నాను . ఓబులాపురం గ్రామంలో భూనిర్వాసితులకు ల్యాండు ఎక్విజిషన్‌చేశారు కాని ఒక్క రూపాయి కూడా చెల్లించలేదు. అభివృద్ధి చేయాలా చేయవద్దా అని సర్పంచ్ గారు అన్నారు. భూనిర్వాసితులకు డబ్బు ఇస్తామని చెప్పాలి . 32 కోట్లు ఇక్కడ నుండి రిలీజ్ అయ్యాయి అంటున్నారు వారికి ఇంకా డబ్బులు అందలేదు. నేను సభద్వారా ముఖ్యమంత్రిగారికి

తెలియచేస్తున్నాను. మన ప్రతి నియోజకవర్గానికి లక్ష ఎకరాలుకు సాగునీరు, తాగునీరు ఇస్తామని మన ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చారు. లక్షా 20వేల ఎకరాలకు సాగునీరు, తాగునీరు అందించే అవకాశం ఈ మూడు ప్రాజెక్టుల ద్వారా వుందని తెలియచేస్తున్నాను. దీనిని పరిశీలన చేయాలని కోరుతున్నాను .

శ్రీ టి. హరీష్‌రావు:- నోటు చేసుకున్నాను. ఆ రైతులు కూడా నన్ను కలవడం జరిగింది. ఇప్పటికే రెవ్యూ కూడా చేశాము. ప్రభుత్వం సీరియస్ గా వుంది. వీలైనంత త్వరగా చర్యలు తీసుకుంటాము .

### 2014–2015 సంవత్సరానికి వార్షిక ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు

MR.SPEAKER: Zero hour is over. పద్దులను ప్రతిపాధంచవలసిందిగా శాసనసభ వ్యవహారాల మంత్రిగారిని కోరుచున్నాను.

SRI T. HARISH RAO: (HON'BLE MINISTER FOR IRRIGATION, MARKETING AND LEGISLATIVE AFFAIRS, MINES & GEOLOGY) (DEPUTIZING THE HON'BLE CHIEF MINISTER) :

Speaker Sir, I beg to move:

" That the Government be granted a sum not exceeding Rs.5436,75,17,000/- under Demand No.XVII (17) – Municipal Administration and Urban Development."

" That the Government be granted a sum not exceeding Rs.8623,00,10,000/- under Demand No.XXXI (31) – Panchayat Raj."

" That the Government be granted a sum not exceeding Rs.5415,45,54,000/- under Demand No.XXXII (32) – Rural Development."

### కోత తీర్మానముల ప్రతిపాదన (అనుబంధం–2)

DEMAND NO. XVIII - MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT

Smt. D.K. Aruna:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 5436,75,17,000/- for Municipal Administration and Urban Development Rs. 100/-

Regarding failure of the government for not able to supply the Protected and Safe drinking water to the people in Hyderabad.

To reduce the allotment of Rs. 5436,75,17,000/- for Municipal Administration and Urban Development Rs. 100/-

Regarding failure of the government for not taking proper measures on the buildgers who are constructing huge structures and not taking any safety measures.

To reduce the allotment of Rs. 5436,75,17,000/- for Municipal Administration and Urban Development Rs. 100/-

Regarding failure of the government in protecting the Lakes in and around the city of Hyderabad.

Sri S.A. Sampath Kumar:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 5436,75,17,000/- for Municipal Administration and Urban Development Rs. 100/-

Regarding failure of the government is not controloling at all the levels of Hotesl for providing hygienic food to the people.

Sri K.P. Vivekananda:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 5436,75,17,000/- for Municipal Administration and Urban Development Rs. 100/-

శేర్లింగంపల్లిలో గురుకుల ట్రస్ట్ భూములలో ఇల్లు కోల్పోయిన వారికి సరియైన ఆర్థిక సహాయం చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5436,75,17,000/- for Municipal Administration and Urban Development Rs. 100/-

జంటనగరాలలోని మురికివాడలో అభివృద్ధికై సరియైన నిధులు బడ్జెటు నందు కేటాయించనందుకు నిరసనగా.

Sri M. Gopinath:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 5436,75,17,000/- for Municipal Administration and Urban Development Rs. 100/-

రాష్ట్రంలో భూగర్భ డ్రైనెజ్ పథకం అస్థవ్యస్థంగా ఉన్నా కారణంగా ప్రభుత్వం పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5436,75,17,000/- for Municipal Administration and Urban Development Rs. 100/-

హైదరాబాదు నగరంలో చట్టవిరుద్ధ నిర్మాణాలు జరుగుతున్న వాటిని ఆపుదల చేయలేని కారణంగా నిరసనగా.

Sri A. Gandhi:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 5436,75,17,000/- for Municipal Administration and Urban Development Rs. 100/-

రాష్ట్రంలోని జంట నగర రోడ్లు అస్తవవ్యస్థంగా ఉన్న వాటికి సరియైన నిధులు కేటాయించనందుకు నిరసనగా.

Sri T. Prakash Goud:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 5436,75,17,000/- for Municipal Administration and Urban Development Rs. 100/-

జంటనగరాలలో త్రాగునీటికి Krishna Phase-3 మరియు గోదావరి పథకాలను ఎన్నిసార్లు నిధులు కేటాయించినప్పటికి, పనులు నత్తనడక మూలంగా జాప్యం అవుతున్నందుకు నిరసనగా.

Sri M. Kishan Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 5436,75,17,000/- for Municipal Administration and Urban Development Rs. 100/-

జంటనగరాలలో చిన్నపాటి వర్షానికి రోడ్లు అన్ని జలమయం అవుతున్నాయి. సరియైన డ్రైనెజ్ వ్యవస్థ లేని కారణంగా మరియు వాటికి సరిపడ నిధులు కేటాయించనందులకు నిరసనగా.

Dr. K. Laxman:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 5436,75,17,000/- for Municipal Administration and Urban Development Rs. 100/-

మెదక్ జిల్లా గజ్వేల్ పట్టణం డ్రైనెజి వ్యవస్థ ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

Sri R. Ravindra Kumar:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 5436,75,17,000/- for Municipal Administration and Urban Development Rs. 100/-

నగరంలో దోమల నియంత్రణకు మున్సిపాలిటిలో రెగ్యులర్‌గా చర్యలను చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5436,75,17,000/- for Municipal Administration and Urban Development Rs. 100/-

గత 10 సంవత్సరాలకు పైబడి పనిచేస్తున్న మున్సిపల్ కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకించనందుకు నిరసనగా.

Sri Sunnam Rajaiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 5436,75,17,000/- for Municipal Administration and Urban Development Rs. 100/-

మున్సిపల్, కార్పొరేషన్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులకు పెరుగుతున్న నిత్యావసరాలకు అనుగుణంగా వేతనాలు కూడా పెంచాలని కోరుతున్నా పట్టించుకోనందుకు, ఖాళీగా వున్న ప్రభుత్వ పోస్టులలో వీరిని నియమించి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5436,75,17,000/- for Municipal Administration and Urban Development Rs. 100/-

సీవరేజ్ బోర్డు నందు పనిచేస్తున్న కార్మికులకు పనికి తగిన వేతనాలు, ఆరోగ్య సౌకర్యం, ప్రాణానికి భద్రత వంటి సౌకర్యాలు కల్పించకుండా హీనంగా పనిచేయించే తీరుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5436,75,17,000/- for Municipal Administration and Urban Development Rs. 100/-

ఖమ్మం జిల్లా, భద్రాచలం నియోజకవర్గ కేంద్రంలో అంతర్గత డ్రైనేజి, రోడ్లు, అస్తవ్యస్థంగా వున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5436,75,17,000/- for Municipal Administration and Urban Development Rs. 100/-

తెలంగాణ మున్సిపాలిటీలలో సగం పోస్టులు ఖాళీగా వున్నటువంటి పోస్టులను భర్తీ చేయనందుకు నిరసనగా.

DEMAND NO. XXXI-PANCHAYAT RAJ

Sri Mallu Bhatti Vikramarka:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 8623,00,10,000/- for Panchayat Raj

Rs. 100/-

అనేక గ్రామాలలోని పంచాయతీ శాఖ పరిధిలోని రహదార్లు అస్తవ్యస్తంగా మారినప్పటికి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri T. Ram Mohan Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 8623,00,10,000/- for Panchayat Raj

Rs. 100/-

Water Grid ఏర్పాటు నెపథ్యంలో గతంలో కల్వకుర్తి నియోజకవర్గంలో త్రాగునీటి అవసరాలకై 100 కోట్ల ప్రతిపాదిత స్కీంను రద్దు చేసినందుకు నిరసనగా.

Sri S. Rajender Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 8623,00,10,000/- for Panchayat Raj

Rs. 100/-

రాష్ట్రంలో గిరిజన తాండాలను గ్రామ పంచాయతీగా మరియు సరియైన నిధులు గిరిజన జనాభాకు అభివృద్ధికి సరిపడ నిధులు కేటాయించనందులకు నిరసనగా.

Dr. K. Laxman:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 8623,00,10,000/- for Panchayat Raj

Rs. 100/-

వరంగల్ జిల్లా, తున్నెగుడ నుండి డోర్నకల్ వరకు రోడ్డు నిర్మాణం జరగనందు నిరసనగా.

To reduce the allotment of Rs. 8623,00,10,000/- for Panchayat Raj

Rs. 100/-

వరంగల్ జిల్లా, తాడ్వాయి మండలం తాడ్వాయి నుండి తోడొళ్ల గూడెం వరకు రోడ్డు నిర్మాణం జరగనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 8623,00,10,000/- for Panchayat Raj

Rs. 100/-

మెదక్ జిల్లా, జగదేవ్ పూర్ మండలం కేంద్రం నుండి అలిరాజ్ పేట రోడ్డు రిపేర్ జరగనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 8623,00,10,000/- for Panchayat Raj

Rs. 100/-

నల్లగొండ జిల్లా, రామన్న పేట గ్రామ పంచాయితి శిధిలమైనందుకు కొత్త కార్యాలయానికి నిధులు కేటాయించ నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 8623,00,10,000/- for Panchayat Raj

Rs. 100/-

చౌటుప్పల్ మండలం, నల్లగొండ జిల్లా పెదకొండూర్ గ్రామానికి సి.సి. రోడ్డు నిర్మాణానికి నిధులు ఇవ్వనందుకు.

To reduce the allotment of Rs. 8623,00,10,000/- for Panchayat Raj

Rs. 100/-

మెదక్ జిల్లా, కొండపాక మండలం మర్పేడగ గ్రామం నుండి దుద్దెడకు – వయరాంపల్లి తార్ రోడ్డు నిర్మాణం జరగనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 8623,00,10,000/- for Panchayat Raj

Rs. 100/-

మెదక్ జిల్లా, కొండపాక మండలం దుద్దెర నుండి అంకిరెడ్డిపల్లి రోడ్డు రిపేర్ చెయ్యనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 8623,00,10,000/- for Panchayat Raj

Rs. 100/-

వరంగల్ జిల్లా, కేసముద్రం నుండి రంగాపూర్ వరకు రోడ్డు నిర్మాణానికి నిధులు ఇవ్వనందుకు నిరసనగా.

Sri R. Ravindra Kumar:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 8623,00,10,000/- for Panchayat Raj

Rs. 100/-

తెలంగాణ రాష్ట్రాల్లో పల్లెల్లో తాగునీటి సమస్యలు పట్టణ ప్రాంతాల్లో సైతం తాగునీటి సమస్యలను తీర్చనందుకు ఎటువంటి చర్యలను ప్రభుత్వం చెప్పట్టనందుకు నిరసనగా.

Sri Sunnam Rajaiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 8623,00,10,000/- for Panchayat Raj

Rs. 100/-

ఖమ్మం జిల్లా, భద్రాచలం నియోజకవర్గ కేంద్రంలో రక్షిత మంచి నీటి ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని ఇంతవరకు ఏర్పాటు చేయకుండా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 8623,00,10,000/- for Panchayat Raj

Rs. 100/-

రంగారెడ్డి జిల్లా, హాయత్‌నగర్ మండలం, ఉమర్‌ఖాన్ డయార్ గ్రామ పంచాయితీ పరిధిలో వున్న సంఘీ పాలిస్టర్స్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ యాజమాన్యం కంపెనీ మూతవేసి, కార్మికులకు నష్టపరిహారం యివ్వకుండా రోడ్డున పడేసినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 8623,00,10,000/- for Panchayat Raj

Rs. 100/-

రంగారెడ్డి జిల్లా, హాయత్‌నగర్ మండలం, ఉమర్‌ఖాన్ డయార గ్రామ పంచాయితీ పరిధిలోవున్న సంఘీ పాలిస్టర్స్ ప్రైవేటు కంపెనీ యాజమాన్యం కంపెనీ మూసివేసినందున, కార్మికులకు నష్టపరిహారం యివ్వాలని కోరగా, పరిహారం యిచ్చేంత వరకు కంపెనీ పరిధిలోని కాలనీ యందు కార్మిక కుటుంబాలకు వసతి కల్పించాలని హైకోర్టు యిచ్చిన ఆదేశాలను దిక్కరించి, సదరు కాలనీకి కరెంటు తొలగించినందుకు, తిరిగి పునరుద్దరించాలని కోరినా పట్టించుకోనందుకు నిరసనగా.

DEMAND NO. XXXII-RURAL DEVELOPMENT

Sri Mallu Bhatti Vikramarka:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 5415,45,54,000/- for Rural Development.

Rs. 100/-

SHG కు సంబంధించి గ్రామ దీపికలతో సమానంగా నగర దీపికలకు వేతనాలను చెల్లించనందుకు నిరసనగా.

Dr. G. Chinna Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 5415,45,54,000/- for Rural Development.

Rs. 100/-

రాష్ట్రంలోని గ్రామాల అభివృద్ధికి తగు రీతిలో బడ్జెటుతో కేటాయింపులు జరగనందులకు నిరసనగా.

Sri S. Venkata Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 5415,45,54,000/- for Rural Development.

Rs. 100/-

రాష్ట్రంలో గ్రామీణ పక్కా ఇండ్ల నిర్మాణానికి సరిపడ నిధులు కేటాయించనందులకు నిరసనగా.

Dr. K. Laxman:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 5415,45,54,000/- for Rural Development.

Rs. 100/-

మెదక్ జిల్లా, తుప్రాన్ మండలం కేంద్రానికి పూర్తిస్థాయి మంచినీటి సౌకర్యం కలిగించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5415,45,54,000/- for Rural Development.

Rs. 100/-

చెమిర్యాల గ్రామం, నారాయణపూర్ మండలంలో Water Pipe Line పని చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5415,45,54,000/- for Rural Development.

Rs. 100/-

నారాయణపూర్ మండలం, నల్లగొండ జిల్లా వాయిలపల్లి గ్రామంలోని గిరిజన తండాలకు 5 కి.మీ. రోడ్డు నిర్మాణం జరగనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5415,45,54,000/- for Rural Development.

Rs. 100/-

చౌటుప్పల మండలం పంతంగి గ్రామం నల్లగొండ జిల్లాలో సి.సి. రోడ్లకు నిధులు కేటాయించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5415,45,54,000/- for Rural Development.

Rs. 100/-

రామన్నపేట మండలం, నల్లగొండ జిల్లా జనంపల్లి గ్రామంలో మంచినీటి సౌకర్య పైప్ లైన్‌కు నిధులు ఇవ్వనందుకు.

Sri R. Ravindra Kumar:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 5415,45,54,000/- for Rural Development.

Rs. 100/-

రాష్ట్రంలో కుటీర పరిశ్రమల అభివృద్ధికి కావలసిన నిధులను బడ్జెట్‌లో ప్రవేశ పెట్టనందుకు నిరసనగా.

Sri Sunnam Rajaiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 5415,45,54,000/- for Rural Development.

Rs. 100/-

ఐ.కె.పి. గ్రామ దీపికలు (వి.ఓ.ఎ.)లకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన 5 వేల వేతన హామీని అమలు చేయాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5415,45,54,000/- for Rural Development.

Rs. 100/-

ఐ.కె.పి. గ్రామ దీపికలు (వి.ఓ.ఎ.)లకు 16 నెలల నుండి వేతన బకాయిలు, ఉద్యోగ భద్రత, హెచ్. ఆర్. పాలసీ, ఇన్సూరెన్స్ సౌకర్యం, సిబ్బంది వేధింపుల వంటి సమస్యలతో యిబ్బంది పడుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5415,45,54,000/- for Rural Development.

Rs. 100/-

ఉపాధి హామీ కూలీలకు రావలసిన ఎరియర్స్ యివ్వకుండా మూడు నెలల నుండి యిబ్బంది పెడుతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5415,45,54,000/- for Rural Development.

Rs. 100/-

ఆశాలు, యానిమేటర్లకు 17 నెలలుగా జీతాల్లేకుండా పనిచేస్తున్నారు. ఇతర స్కీంవర్డ్ వర్కర్లకు కూడా వేతనాలు యివ్వకుండా పనిచేయించుకుంటున్నారు. వేతనాలు నెల నెలా సక్రమంగా యివ్వకుండా వెట్టి చేయించుకునే ప్రభుత్వ వైఖరికి నిరసనగా.

To reduce the allotment of Rs. 5415,45,54,000/- for Rural Development.

Rs. 100/-

జాతీయ ఉపాధి హామీ పథకాన్ని తగ్గించే కేంద్ర ప్రయత్నాలను విరమించుకునేలా రాష్ట్రప్రభుత్వం కేంద్రంపై వత్తిడి తేవాలని, కేంద్రం నుండి 5 వేల కోట్లు రాబట్టాలని, కరువులో కార్డుదారులందరికీ పని కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5415,45,54,000/- for Rural Development.

Rs. 100/-

గత 24 నెలల నుండి ఆశా వర్కర్లకు వేతనాలు యివ్వకుండా వెట్టి చేయించు కుంటున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5415,45,54,000/- for Rural Development.

Rs. 100/-

డ్వాక్రా మహిళలు బ్యాంకుల్లో దాచుకున్న డబ్బుకు తగిన విధంగా మహిళలకు రుణాలు యివ్వకుండా మోసం చేస్తున్నందుకు నిరసనగా.

MR.SPEAKER: Demands moved. Cut motions from 66-114 are deemed to have been moved.

## 2014-2015 సంవత్సరానికి వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలపై చర్చ

శ్రీ ఎస్. ఎ. సంపత్‌కుమార్ (అలంపూర్):- అధ్యక్షా, చాలా సంతోషం. మొదటి శాసనసభ, మొదటి బడ్జెట్ పద్దులపై మాట్లాడే అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఆ అవకాశం రావడానికి ఇక్కడి దాకా నన్ను పంపిన మా కాంగ్రెసు పార్టీ నాయకురాలు సోనియా గాంధి గారికి ధన్యవాదాలు. అలంపూర్ నియోజకవర్గ ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఈరోజు పద్దుల్లో గృహనిర్మాణం, ఎస్‌సి, ఎస్‌టి,బిసి, మైనారిటి, ఉమెన్, చైల్డు వెల్‌ఫేర్‌కు సంబంధించి శాసనసభలో చర్చ జరుగుతోంది. ఈ 5 శాఖలకు సంబంధించి, గౌరవ ముఖ్యమంత్రిగారు లేరు కనుక శాసనసభలో వున్న మంత్రిగారు ఈ విషయం పై చొరవ తీసుకుని స్పందిస్తారని ఆశిస్తున్నాను. నోటు చేసుకోవాలని కూడా కోరుచున్నాను. తెలంగాణ తొలి బడ్జెట్ ఇది. సంక్షేమం మరియు నిర్మాణానికి సంబంధించిన పద్దులలో, తెలంగాణ తొలి బడ్జెట్, ఎన్నో రకాలుగా వివక్షాల నుంచి బయటపడి ఆ రోజువివిధ దశలుగా జరుగుతున్నటువంట వివక్షను గ్రహించినటు వంటి కాంగ్రెసు పార్టీ, సోనియా గాంధిగారు తెలంగాణను ఇచ్చింది. మన ముఖ్యమంత్రి గారు చెప్పినటువగానే just because of the consistency of Smt. Sonia Gandhi, this Telangana State has been formed. ఆ రకంగా ఎర్పడిన తెలంగాణరాష్ట్రంలో మన కంటే, కాస్త లేటుగా, ఆలస్యంగా ఉద్యమంలోకి వచ్చినా టిఆర్‌ఎస్ పార్టీవారు, ఉద్యమం తెచ్చి కొన్ని వాస్తవాలను బయటకు తీసుకొచ్చారు. ఈ రోజు రాష్ట్ర ఆవిర్భావంలో భాగస్వాములు అయినందుకు వారిని అభినందిస్తున్నాను. ఉద్యమ పార్టీ అప్పుడప్పుడు కొన్నింటిలో వెనుకేస్తున్నా, .......

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ :- మీరు రేపు కంటిన్యూ చేయండి.

The House is adjourned to meet again on Monday, the 17th November, 2014.

(The House then adjourned at 12.55pm, to meet again on Monday, the 17th November, 2014)

**"Published under Rule 310 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad."**